


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 246 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 13 జనవరి 2026 | వెల : 4/-




# సంక్రాంతి కానుకగా..

## ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కార్ శుభవార్త
## ప్రభుత్వ ఉద్యోగుల డీఏను 3.64 శాతం పెంచుతూ ఉత్తర్వులు

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్. ప్రభుత్వ ఉద్యోగులకు సీఎం రేవంత్ సంక్రాంతి కానుక ప్రకటించారు. ఉద్యోగులకు మరో డీఏ ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ ప్రకటన చేశారు. డీఏ ఫైల్ మీద సంతకం చేసి వచ్చా. రేపో మాపో డీఏ జీవో వస్తుంది'అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్లకు డీఏ,డీఆర్ పెంపు ప్రకటించింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది పెన్షనర్లకు ఉపశమనం కలగనుంది. ప్రస్తుతం అమలులో ఉన్న 30.03శాతం డీఆర్‌ను 33.67శాతానికి పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెంపు 2018 జూలై 1 తర్వాత రిటైర్డ్ అయిన పెన్షనర్లకు వర్తించనుంది. 2020 రివైజ్డ్ పే స్కేల్స్ ప్రకారం పెన్షన్ పొందుతున్న వారికి ఇది ప్రత్యక్ష లాభం కలిగిస్తుంది. 2018కి ముందు రిటైర్డ్ అయిన పెన్షనర్లకు కూడా డీఆర్ పెంపు వర్తించనుంది. 2015 పే స్కేల్స్ ప్రకారం పెన్షన్ పొందుతున్న వారికి డీఆర్ 68.628శాతం నుంచి 73.344శాతానికి పెరిగింది. 2016 పే స్కేల్స్ పెన్షనర్లకు డీఆర్ 42శాతం నుంచి 46శాతానికి పెంపు జరిగింది. UGC/AICTE 2006 పే స్కేల్స్ ప్రకారం పెన్షన్ పొందుతున్న వారికి డీఆర్ 221శాతం నుంచి 230శాతానికి పెరిగింది. ఈ పెంపు విద్యా రంగానికి చెందిన పెన్షనర్లకు గణనీయమైన లాభం కలిగించనుంది. పెరిగిన డీఆర్ 2023 జూలై 1 నుంచి అమలులోకి వస్తుంది. 2023 జూలై నుంచి 2025 డిసెంబర్ వరకు పెరిగిన డీఆర్ బకాయిలు చెల్లించనున్నారు. ఈ బకాయిలు మొత్తం 30 నెలవారీ వాయిదాల్లో చెల్లించబడతాయి. 2026 జనవరి నెల పెన్షన్‌తో పెరిగిన డీఆర్ - మిగతా3లో

- తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్‌న్యూస్
- పెరిగిన డీఏ 2024 జులై 1 నుంచి వర్తింపు
- జనవరి నెల వేతనంతో పాటు పెరిగిన డీఏ చెల్లించనున్న ప్రభుత్వం
- 'జిల్లాల సరిహద్దులు మార్చాలని ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయి
- అందుకే జిల్లాల పునర్విభజన కోసం ఒక రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయనున్నాం
- సన్న వరిధాన్యానికి రూ.500 చొప్పున బోనస్ నిధులను పౌరసరఫరాల శాఖ విడుదల
- వానాకాలం సీజన్‌లో సన్నరకం వడ్లు పండించిన రైతులకు కనీస మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్

## ఉద్యోగులే ప్రభుత్వ సారథులు.. వారధులు

- ఒక్కరోజు సెలవు తీసుకుందామనుకున్నా ఏదో ఒక పని వచ్చిపడుతోంది
- ఇప్పటి వరకు తాను ఒక్క రోజు కూడా సెలవు తీసుకోలేదు
- ప్రభుత్వంలో ఉన్న 200 మంది మాత్రమే రాష్ట్రాన్ని నడపలేరు

## దేశీ బుల్లెట్‌లో రాకెట్!





## రిస్క్ తీసుకుంటేనే ఉన్నత స్థానం

- యువత రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడకూడదు
- మీ విజయం దేశాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుంది
- 2047 వికసిత్ భారత్ ప్రయాణం దేశ అభివృద్ధికి ఎంతో కీలకం
- ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో అనేక మార్పులు తెచ్చామని ఐఐటీలను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నాం

# వచ్చే ఎన్నికల్లో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



- యూరియా ఇవ్వని వ్యక్తి.. పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 14 పరిశ్రమలు ఎందుకు పారిపోయాయి
- మూటలు కట్టి డబ్బులను ఢిల్లీకి తరలిస్తున్నారు
- పాలమూరు రైతన్నలను రేవంత్‌రెడ్డి ఎండపెడుతున్నారని
- యూరియా ఇవ్వని వ్యక్తి పాలమూరును సస్యశ్యామలం చేస్తామంటున్నారంటూ ఎద్దేవా
- "కృష్ణా జలాలు మన వద్ద ఉన్నప్పుడే తీసుకుంటే కిందకు వెళ్లవు

మహబూబ్‌నగర్

బీఆర్ఎస్ హయాంలో పెట్టిన పరిశ్రమలకు ఇప్పుడు రిబ్బన్లు కట్ చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మహబూబ్‌నగర్‌లో ఐటీ హబ్ పెట్టి 14 పరిశ్రమలు తెస్తే ఇప్పుడు పారిపోయేలా చేశారని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు రైతన్నలను రేవంత్‌రెడ్డి ఎండపెడుతున్నారని విమర్శించారు. యూరియా ఇవ్వని వ్యక్తి పాలమూరును సస్యశ్యామలం చేస్తామంటున్నారంటూ ఎద్దేవా చేశారు. "కృష్ణా జలాలు మన వద్ద - మిగతా3లో








## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ

- ఈసీకి మరోసారి మమతా బెనర్జీ లేఖ
- 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటు చేసుకున్నాయని ఆరోపణ
- నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న మమతా బెనర్జీ
- ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి ఈసీకి ఇది ఐదో లేఖ



## మిత్రుల మధ్య విభేదాలు సహజమే..

- అందుకే ట్రంప్-మోదీ మధ్య దూరం!: అమెరికా రాయబారి
- ట్రంప్, మోదీ మధ్య స్నేహబంధం నిజమైందేనన్న అమెరికా రాయబారి
- ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద దేశమన్న సెర్గియో గోర్
- రెండు దేశాల సత్సంబంధాలకు వాణిజ్యం చాలా కీలకమని వ్యాఖ్య



## అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు

- ఎన్‌హెచ్ఏఐపై నితిన్ గడ్కరీ ప్రశంసలు
- బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నిస్ రికార్డులు
- నూతన సాంకేతికతతో అద్భుతంగా నిర్మించారన్న గడ్కరీ
- ఈ రికార్డులు దేశానికి, ఏపీకి గర్వకారణమన్న చంద్రబాబు

# ఈ వేస్ట్ నిర్వాహణకు జీహెచ్ఎంసీకి సహకరించాలి

**అత్తాపూర్ సర్కిల్ ఏఈ ఆశిష్**

**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ పనికి రాని ఎలక్ట్రానిక్ వస్తువులను మున్సిపల్ అధికారులకు అందించాలని ఏఈ ఆశిష్ సూచించారు.రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డినగర్‌లో సోమవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మాస్ ఎలక్ట్రానిక్ వేస్ట్ క్లీన్‌లీనెస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఈ ఆశిష్ హాజరై ప్రజలకు ఈ-వేస్ట్ వల్ల కలిగే నష్టాలు,వాటి సరైన నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను చెత్తలో కలపకుండా ప్రత్యేకంగా సేకరించి,శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని ఆయన తెలిపారు.ప్రజలు ఈ-వేస్ట్







నిర్వాహణలో జీహెచ్ఎంసీకి సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏఈ ఆశిష్ మాట్లాడుతూ...ఇళ్లలో ఉపయోగం లేని పాత మొబైల్ ఫోన్లు కంప్యూటర్లు టీవీలు బ్యాటరీలు ఛార్జర్లు వంటి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను చెత్తలో పడేయకుండా ప్రత్యేకంగా జీహెచ్ఎంసీకి అందించాలని సూచించారు.ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను అనియంత్రితంగా పారవేయడం వల్ల భూమి నీరు, గాలి కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు.ఈ-వేస్ట్‌ను శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు.ప్రజలు ఇలాంటి క్లీన్‌లీనెస్ డ్రైవ్‌లకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ జై ప్రకాష్‌తో పాటు ఆర్పీలు కీలుగు హేమలత సంధ్యా నాగమణి మమత పద్మ,పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వ్యాపార సంఘం అధ్యక్షునికి ఘన సత్కారం

**మందమర్రి,జనవరి12(సూర్యరేఖ)** మందమర్రి పాత బస్టాండ్ వర్తక సంఘం అధ్యక్షునిగా వరుసగా మూడోవ సారి ఘన విజయం సాధించిన వడ్లకొండ కనకయ్యగౌడ్ ను బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యాపార సంఘం ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించిన కనకయ్యగౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ,జిల్లా నాయకులు నోముల ఉపేందర్ గౌడ్,లు మాట్లాడుతూ...వ్యాపార సంఘం ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కనకయ్యగౌడ్ పాత బస్టాండ్ వ్యాపారస్తులకు అందుబాటులో ఉండి నిరంతరం వారి సంక్షేమానికి కృషి చెయ్యడం వల్లనే హ్యాట్రిక్ సాధించారని అన్నారు.వ్యాపార సంఘం అభివృద్ధికి, వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి పాటు పడాలన్నారు.చిరు



వ్యాపారుల వ్యాపార అభివృద్ధికి బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వారిని ప్రోత్సహించాలని కోరారు.ఈ సందర్భంగా వడ్లకొండ కనకయ్యగౌడ్ మాట్లాడుతూ... తనను మూడో సారి వ్యాపార సంఘం అధ్యక్షుడిగా భారీ మెజారిటీతో గెలిపించిన వ్యాపారస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు చిలగాని సుదర్శన్, వైశ్య సంఘం నాయకులు రాచర్ల రవి,బిఎస్పి జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్,సాధుల విద్యాసాగర్ బైరాజు శ్రీనివాస్ సత్యంబాబు ఆంజనేయులు శంకరయ్య బుచ్చయ్యయాదవ్, మహేష్ యాదవ్ నూతి ఆంజనేయులు,కొంతం రాజు వడ్లకొండ రంజిత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వన్డేల్లో 'నయా ఆల్‌రౌండర్'.. మ్యాచ్ మ్యాచ్‌కు రాటుదేలుతున్న గంభీర్ శిష్యుడు..!

వన్డే ఫార్మాట్‌లో భారత జట్టుకు ఆల్‌రౌండర్ కొరత తీరేలా కనిపిస్తోంది. ఇటీవల కాలంలో పేసర్ హర్షిత్ రానా (ఝుతీంప్త్రత్ ఞఖఝ )సంచలన ఆటతో నేను రెడీ అని చాటుకుంటున్నాడు. తనపై 'గంభీర్ శిష్యుడు' అనే ముద్ర వేసిన విమర్శకులకు మైదానంలో జట్టును గెలిపించే ప్రదర్శనతోనే బదులిస్తున్నాడీ స్పీడ్‌స్టర్. మ్యాచ్ మ్యాచ్‌కు రాటుదేలుతున్న ఈ పొడగరి పేసర్.. వడోదర వన్డేలో ఖతర్నాక్ ఇన్నింగ్స్‌తో టీమిండియా విజయంలో కీలకమయ్యాడు. మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ 'నన్ను వన్డేల్లో ఆల్‌రౌండర్‌గా చూడాలనుకుంటోంది' అని వెల్లడించాడు. టీమిండియా కోచ్‌గా గౌతం గంభీర్ రావడమే ఆలస్యం కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు సభ్యులకు పెద్ద పీట వేశాడు. పేసర్ హర్షిత్ రానా, వరుణ్ చక్రవర్తిలు భారత జెర్సీ వేసుకున్నారు. వరుణ్ టీ20లకే పరిమితమవ్వగా.. హర్షిత్ మాత్రం ఫొట్టి ఫార్మాట్‌తో పాటు టెస్టులు, వన్డేల్లోనూ పాతుకుపోతున్నాడు. 'మేనేజ్‌మెంట్ ఎందుకు రానాకు ఇన్ని అవకాశాలు ఇస్తోంది?' అనే ప్రశ్నకు తన ఆటతోనే సమాధానం చెబుతున్నాడీ పేసర్. న్యూజిలాండ్‌తో తొలి వన్డేకు ఫామ్‌లో ఉన్న అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్‌ను తుది జట్టులోకి తీసుకోవడంపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి. దాంతో.. న్యూజిలాండ్ ఓపెనర్లను ఔట్ చేసి బ్రేకిచ్చిన ఈ పేస్ గన్.. కాస్త అగ్రెస్సివ్‌గానే సెలబ్రేట్ చేసుకున్నాడు. మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ తనను టీమ్ మేనేజ్‌మెంట్ వన్డేల్లో ఆల్‌రౌండర్‌గా చూడాలనుకుం టోంది అని చెప్పాడు. 'భారత మేనేజ్‌మెంట్ నన్ను వన్డేల్లో ఆల్‌రౌండర్‌గా ఉపయో గించుకోవాలని అనుకుంటోంది. నేను కూడా మెరుగయ్యేందుకు కష్టపడుతున్నా. నెట్స్‌లో కూడా బ్యాటింగ్ మీద ఎక్కువే దృష్టి పెడుతున్నా. ఆల్‌రౌండర్‌గా రాణించాలంటే అన్నికంటే ముఖ్యమైంది ఆత్మవిశ్వాసంగా ఉండడం. సహచరులు నాలో కల్పించిన ఆత్మవిశ్వాసం నాకు ఎంతో ఉపయోగపడింది. జట్టులో నా పాత్ర ఏంటో నాకు తెలుసు. అందుకే క్రీజులోకి వెళ్లడమే ఆలస్యం పరుగులు చేసేందుకు ప్రయత్నిస్తాను. బ్యాటింగ్ విషయానికొస్తే నన్ను ఎనిమిదో స్థానంలో ఆల్‌రౌండర్‌గా పంపిస్తున్నారు' అని రానా వెల్లడించాడు. వడోదర వన్డేలో కివీస్ నిర్దేశించిన 301 పరుగుల ఛేదనలో విరాట్ కోహ్లీ(93), శ్రేయాస్ అయ్యర్(49) మెరుపులతో పటిష్ట స్థితిలో ఉన్న టీమిండియా ఒక్కసారిగా కష్టాల్లో పడింది. జేమీసన్ ఓవర్లో విరాట్ ఔటయ్యాక వెంట వెంటనే మూడు వికెట్లు పడిన దశలో క్రీజులోకి వచ్చిన హర్షిత్.. విధ్వంసక ఆటతో పరుగుల అంతరాన్ని తగ్గించాడు.

# వ్యవసాయ వర్సిటీలో తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు

**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ)**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో టీచర్ల సంక్షేమానికి వ్యవసాయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ పాటు పడి పని చేస్తుందని నూతన అధ్యక్షులు డాక్టర్ ఎం.శంకర్ అన్నారు. సోమవారం తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆవిర్భవించింది.ఈ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ ఎం.శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ ఓదెల సంపత్,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.సంతోష్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఆర్.సాయికుమార్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ మధుకర్ రావు, డాక్టర్ పి. రేవతి కోశాధికారిగా డాక్టర్ భరత్ భూషణ్,లు నియమితులయ్యారు.ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య,రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ రావు,ఇతర యూనివర్సిటీ అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధికై తమ



వంతు సహకారం ఎల్లవేళలా యూనివర్సిటీ యాజమాన్యానికి ఇస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా టీచర్లకు సంబంధించి కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ సరెండర్ లీవ్స్,యుజిసి ఏరియర్స్,టిటిఏ గురించి వారికి వినతి పత్రం అందజేశారు.తాము తీసుకు వెళ్లిన ఈ సమస్యల పట్ల యూనివర్సిటీ యాజమాన్యం సానుకూలంగా స్పందించిందన్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యానికి తమ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దామరగిద్ద మండలం మద్దెలబిడులో వివేకానంద జయంతి వేడుకలు

**దామరగిద్ద,జనవరి12(సూర్యరేఖ) :** యువకులు స్వామి వివేకానందుడి స్ఫూర్తిగా తీసుకోని ముందుకు వెళ్ళాలని విగ్రహ స్థాపన కమిటీ సభ్యులు మహిపాల్ రెడ్డి అన్నారు. వివేకానంద జయంతి పురస్కరించుకొని సోమవారం మద్దెలబిడ్ గ్రామములో విగ్రహంనీకి పులమాలలు వేసి ఘననివాళి అర్పించారు.జాతిని మేల్కొల్పి సామాజిక అసమానతలపై శంఖం పూరించిన ఆయన దేశంలోని యువతకు దిశనిర్దేశం చేశారని చెప్పారు.అలాగే డాక్టర్ రఘు మాట్లాడుతూ. యువతకు స్ఫూర్తి నింపే స్వామి వివేకానంద మాటలు లేవండి మేలుకోండి గమ్యం చేరేవరకు విశ్రామించకండి,నీవెనక నీముందు ఏముందనేది నీకు అనవసరం నీలో ఏముంది అనే ముఖ్యం రోజుకు ఒక్కసారి మీతో మీరు మాట్లాడుకొండి లేకపోతే అద్భుతమైన వ్యక్తితో మాట్లాడే అవకాశం



కోల్పోతారు బయపడకు ముందుకు సాగు బలమే జీవితం బలహీనతే మరణం,కెరటం నాకు ఆదర్శం లేచి పడినందుకు కాదు,పడి లేచినందుకు పడిన లేస్తునందుకు మేలుకోని ముందుకు సాగాలని అన్నారు.ఈ సేవ కార్యక్రమలకు గాను గ్రామ సర్పంచ్ తిరుమలమ్మ,ఉపసర్పంచ్ గిరెమోల లక్ష్మి,మాజీ సర్పంచ్ పొట్ట బాలప్ప,గ్రామ పెద్దలు నింగప్ప,అంజప్ప,సహాచరులు,తాజా రాజకీయ నాయకులు,విద్యవేత్తలు అభినందనలు తెలిపారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ..



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం ఉపయోగిస్తున్న 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ ప్రక్రియలో లోపాలు చోటు చేసుకున్నాయని ఆమె ఆరోపించారు. దీనివల్ల నిజమైన ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆమె లేఖ రాశారు. ఎస్ఐఆర్ ప్రారంభమైనప్పటి నుంచి ఆమె ఈసీకీ లేఖ రాయడం ఇది ఐదోసారి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారంగా 2002 నాటి ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ చేపట్టారని, అయితే ఈ ప్రక్రియ సందర్భంగా ఓటర్ల వివరాల్లో తీవ్ర తప్పిదాలు చోటు చేసుకుంటున్నాయని ఆమె పేర్కొన్నారు. ఇది పెద్ద ఎత్తున డేటా మిస్ మ్యాచ్‌కు దారి తీసిందని, దీనివల్ల నిజమైన ఓటర్లు ఈ సమస్య బారిన పడుతున్నారని అన్నారు. ఓటర్ల జాబితా సవరణలకు సంబంధించి గత రెండు దశాబ్దాలుగా అనుసరించిన విధానాలను ఈసీ ఇప్పుడు పక్కన పెట్టిందని ఆమె ఆరోపించారు. దీనితో ఓటర్లు తమ గుర్తింపును మళ్లీ నిరూపించుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీ ఎప్పటినుంచో వస్తున్న తన సొంత పద్ధతులను విస్మరించడాన్ని ఆమె ఖండించారు. ఇది ఏకపక్షంగా, అహేతుకంగా, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని అన్నారు. ఎస్ఐఆర్ సమయంలో సమర్పించిన పత్రాలకు సరైన రసీదు ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ ప్రక్రియలోనే లోపం ఉందని ఆమె పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చాలా వరకు యాంత్రికంగా, సాంకేతిక డేటా ఆధారంగానే కొనసాగుతోందని, సున్నితత్వం, మానవీయతను పట్టించుకోవడం లేదని ఆమె అన్నారు.

## మిత్రుల మధ్య విభేదాలు సహజమే..



తమ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మధ్య స్నేహబంధం నిజమైందేనని భారత్‌కు నూతన అమెరికా రాయబారిగా బాధ్యతలు చేపట్టిన సెర్గియో గోర్ పేర్కొన్నారు. నిజమైన స్నేహితుల మధ్య విభేదాలు సహజమని, ట్రంప్, మోదీల మధ్య విభేదాలు కూడా అలాంటివేనని అన్నారు. వాటిని పరిష్కరించుకుని ముందుకు సాగడానికి వారు ప్రయత్నిస్తారని తెలిపారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద దేశమని, రెండు దేశాల మధ్య సత్సంబంధాలకు వాణిజ్యం చాలా కీలకమని గోర్ అభిప్రాయపడ్డారు. వీలైనంత త్వరగా వాణిజ్యం ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరు దేశాల ప్రతినిధులు నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నారని ఆయన తెలిపారు. భద్రత, సాంకేతికత, ఆరోగ్యం, ఇంధనం వంటి రంగాల్లో కూడా రెండు దేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని అన్నారు. భారతదేశమే తమకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందానికి సంబంధించి జనవరి 13న ఇరు దేశాల ప్రతినిధులు మరోసారి సమావేశం కానున్నట్లు సెర్గియో గోర్ వెల్లడించారు.

## రిస్క్ తీసుకుంటేనే ఉన్నత స్థానం

స్వామి వివేకానంద జీవితం ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని ప్రధాని మోదీ అన్నారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ 2026 ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. యువత రిస్క్ తీసుకోవడానికి ఏమాత్రం వెనకాడకూడదని మీ విజయం దేశాన్ని కొత్త శిఖరాలకు చేరుస్తుందని తెలిపారు. 2047 వికసిత్ భారత్ ప్రయాణం దేశ అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. 2014లో తాను ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వారిలో అక్కడున్న వారిలో చాలామంది చిన్నపిల్లలని అక్కడి యువతనుద్దేశించి మోదీ మాట్లాడారు. ప్రస్తుతం స్కిల్ డెవలప్‌మెంట్ సెక్టార్‌లో అనేక మార్పులు తెచ్చామని ఐఐటీలను కూడా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. యువత చాలా యాక్టివ్‌గా ఉండాలని ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ యువతకు సూచించారు. నేడు స్వామివివేకానంద జయంతి ఈ రోజును భారత్ జాతీయ యువజన దినంగా జరపుకుంటుంది.

## అత్యాధునిక టెక్నాలజీతో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు



నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ), రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ సంస్థ కలిసి బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ (ఛీఎ-544+)లో అసాధారణ వేగంతో రహదారి నిర్మాణం చేసి నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించడం తెలిసిందే. కేవలం ఆరు రోజుల్లోనే 156 లేన్ కిలోమీటర్లు (అంటే 52 కిలోమీటర్ల స్ట్రెచ్‌లో 3-లేన్ వెడల్పు) నిరంతరంగా పేవింగ్ చేశారు. అందులో ఒక రోజు, జనవరి 6న 24 గంటల్లోనే 28.8 కిలోమీటర్లు పూర్తి చేశారు అదే సమయంలో 10,675 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ వేయడం కూడా ఒక ప్రపంచ రికార్డు.

57,500 మెట్రిక్ టన్నుల బిటుమిన్ నిరంతరంగా వేయడం, మరియు మొత్తం 156 లేన్ కి.మీ. పేవింగ్‌తో పాత రికార్డులను మించిపోయారు. ఇవన్నీ ఆధునిక మెషినరీ, భారీ టీమ్ వర్క్‌తో, నాణ్యతలో ఏమాత్రం రాజీ లేకుండా సాధించారు. ఇది ఆరు లేన్ హైవేల్లో జరిగిన అద్భుతం. ఈ పనితీరుపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు కురిపించారు. మన ఇంజినీర్లు, అధికారులు అసాధ్యాన్ని సాధ్యం చేశారని, నూతన సాంకేతికతతో త్వరగా, నాణ్యమైన రోడ్లు నిర్మించడం గొప్ప విషయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఈ పనులపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ నాలుగు గిన్నిస్ రికార్డులు దేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని, నితిన్ గడ్కరీ నాయకత్వంలో ప్రపంచ స్థాయిలో సాధించామని ప్రత్యేకంగా రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్‌ను అభినందించారు. ఈ రోడ్ పూర్తయితే బెంగళూరు-విజయవాడ మధ్య దూరం 100 కిలోమీటర్లు తగ్గి, ప్రయాణ సమయం 12 గంటల నుంచి 8 గంటలకు తగ్గుతుంది. రాయలసీమ, తీర ప్రాంతాలు బాగా కనెక్ట్ అవుతాయి.

# జాతీయ యువజన దినోత్సవం మాతృమూర్తి రజతోత్సవ స్మృత్యంజలి





**స్మృతి పథంలో అమ్మ..ఆశయ పథంలో వివేకానందుడు..**

**మాతృమూర్తి పేరిందేవి తాయార్ జ్ఞాపకార్థం వస్త్ర, అన్నదానం..**

**మందమర్రి,జనవరి12(సూర్యరేఖ)**స్మృతి పథంలో అమ్మ...ఆశయ పథంలో స్వామి వివేకానందుడి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక పాలచెట్టు ప్రాంతంలో గల పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో టీమ్ పంచముఖి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం& మాతృమూర్తి రజతోత్సవ స్మృత్యంజలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పంచముఖి ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణ,చైతన్య ఆచార్య మాతృమూర్తి పేరిందేవి తాయార్ 25వ వర్ధంతి స్మరణలో నిర్వహించిన కార్యక్రమంలో బాగంగా నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన సివిక్ పారిశ్యుద్ధ కాంట్రాక్ట్ కార్మికులకు మాతృమూర్తి జ్ఞాపకార్థం నాణ్యమైన చీరలను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో సోమవారం అర్చకులు కృష్ణ చైతన్య నిర్వహించిన ప్రేమపూర్వక వస్త్రదానం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ,సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి, మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మలు పాల్గొని ముందుగా స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అర్చకులతో కలిసి కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ...వివేకానంద జయంతి రోజు కృష్ణ చైతన్య తల్లి జ్ఞాపకార్థం మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం అభినంద నీయమని కొనియాడారు. వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని యువతను సన్మార్గంలో పెట్టేందుకు వారు చేపడుతున్న సేవలు ప్రశంసనీ యమన్నారు. యువత ఆశించిన లక్ష్యాలను సాధించేందుకు సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం తహసిల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ...ఈ జాతీయ యువజన దినోత్సవం ద్వారా యువత దేశ నిర్మాణంలో పాల్గొని,స్వామి వివేకానందుడి ఆదర్శాలతో మానవతా విలువలను ఆచరించే మాన్యులుగా యువత స్వప్న భారతాన్ని నిర్మించాలని అన్నారు.జన్మభూమితోనూ జన్మనిచ్చిన తల్లితోనూ స్వర్గం సైతం సరితూగదని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు అనంతచార్యులు పంచముఖి ఆలయ కమిటీ సభ్యులు శంకర్రావు టీం పంచముఖి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు భక్తులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి యువతకు వివేకానందుని జీవితం ఆదర్శం..




**రాజేంద్రనగర్, జనవరి12 (సూర్యరేఖ)** నేటి తరం యువత స్వామి వివేకానందున్ని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయిమల్లిక్ పేర్కొన్నారు. వివేకానంద జయంతిని పురస్క రించుకుని శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో మండల కిస్మత్‌పూర్ లోని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా పెండ్యాల సాయిమల్లిక్ మాట్లాడుతూ...వివేకానందుడు యువతను మేల్కొల్పి సన్మార్గంలో నడిపించిన మహనీయుడని తెలిపారు.ఆయన బోధనలతో జాతీయ సమైక్యత,మత సామరస్యాన్ని పెంపొందించారని తెలిపారు.యువతలోని మేధాశక్తిని వెలికి తీయడానికి,సమాజ హితం కోసం ముందుకు నడిపించడానికి వివేకానందుని జీవితాన్ని చదవాలన్నారు. మహనీయుల ఆదర్శాలను నిజ జీవితంలో పాటించినప్పుడే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస సేవా సమితి సభ్యులు,తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో బాలకార్మికులను వినియోగిస్తే కఠిన చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జనవరి12(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే ఎన్నికల సంఘం,బాలల పరిరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ సోమవార ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాజకీయ పార్టీలు,అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోడప్రతుల అతికింపు ఫ్లెక్సీల ఏర్పాటు, కరపత్రాల పంపిణీ,ప్రచార సమయంలో ప్లకార్డుల ప్రదర్శన, సభలలో సమావేశాలలో బాలబాలికలచే పనులు చేపించినా బాలకార్మికుల ప్రమేయం కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను అనుసరించి సజావుగా సాగేలా సహకరించాలని తెలిపారు.

## కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి డివిజన్లలో సమస్యలను పరిష్కరించాలి

**టీపీసీసీ మైనారిటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖాదర్**



**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ)**అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి డివిజన్లలో సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం నాయకులు,టీపీసీసీ మైనారిటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖాదర్ అన్నారు.ఈ మేరకు డిప్యూటీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందులో భాగంగా డ్రైనేజీ లైన్లు,రోడ్లు,వీధిలైట్లు సహాపెండింగ్‌లో ఉన్న ప్రజా పనులను పరిష్కరించాలని ఆయన కోరారు. మైలార్‌దేవ్‌పల్లి జీహెచ్ఎంసీ పార్కులో వీధిలైట్లు, ఇతర పనులను చేపట్టడంతో పాటు పార్కు నిర్వహణ,శుభ్రతను కూడా ఆయన కోరారు.ఈ మేరకు అధికారులు సైతం సానుకూలంగా స్పందించారన్నారు.సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు.ఈ సమావేశంలో నవీన్ గౌడ్,జగన్ తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా విడుదల..



**బెల్లంపల్లి,జనవరి12(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు సంబంధించిన తుది ఓటరు జాబితాలను సోమవారం మున్సిపల్ కమిషనర్ రమేశ్ అధికారికంగా ప్రదర్శించారు. మున్సిపాలిటీలో మొత్తం 44,575 మంది ఓటర్లు నమోదయ్యారని కమిషనర్ తెలిపారు.వీరిలో 21,560మంది పురుష ఓటర్లు, 23,012మంది మహిళ ఓటర్లు,ముగ్గురు ఇతర ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు.తుది ఓటరు జాబితాల ప్రతులను ప్రజల అవగాహన కోసం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం,సబ్ కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించి అవసరమైన సమాచారాన్ని తెలుసుకోవాలని కమిషనర్ సూచించారు.

## స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ)** స్వామి వివేకానంద స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.మానసిక వికాసం సాధించేందుకు ఆయన చూపిన మార్గం ఎంతో ఉపయుక్తమని ఆయన వ్యాఖ్యానించారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శంషాబాద్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో స్వచ్ఛత హీ సేవ 2026 కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.వివేకానందుడు చెప్పినట్లు 'సేవయే పరమావధిస,మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం కూడా దేశానికి మనం చేసే ఒక గొప్ప సేవ అని వివరించారు.ప్రభుత్వం మాత్రమే కాకుండా,ప్రతి పౌరుడు తన వంతుగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందామనే అనే నినాదాన్ని పాటించాలన్నారు.మన పిల్లలు ఆడుకునే పార్కులు,మనం నడిచే వీధులు చెత్తాచెదారం లేకుండా చూసుకోవడం మన ప్రాథమిక విధిగా అభివర్ణించారు.యువజన దినోత్సవం కాబట్టి యువత అంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ జనవరి 11నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.చెత్త లేని శంషాబాద్ ప్రతి చెత్త ముక్కా ముఖ్యం అనే విషయాన్ని గుర్తుంచుకుని మన ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందామని పిలుపునిచ్చారు.ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ వారిని అభినందించారు.

## సంక్రాంతి సెలవుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**దామరగిద్ద పోలీసుల విజ్ఞప్తి**




**దామరగిద్ద,జనవరి12(సూర్యరేఖ):** దామరగిద్ద మండల పరిధిలో సంక్రాంతి పండగ సందర్భంగా పండుగకు వెళ్ళే ప్రజలు దొంగల భారీన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచిస్తున్నారు. దొంగలు తాళాలు వేసిన ఇళ్ళను టార్గెట్ చేసుకొని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నందున,అందరు కూడా సరైన జాగ్రతలు తీసుకోని కూడా ఇళ్ళలో విలువైన వస్తువులు డబ్బులు ఇళ్ళలో దాచిపెట్టుకోకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని పోలీస్ వారి విజ్ఞప్తి చేశారు.అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పిల్లలు,పెద్దలు పతంగులు ఎగరవేయడానికి చైనా ఉపయోగించుట ద్వారా పక్షులు,మనుషులు కూడా ప్రమాదాల భారీన పడే అవకాశం ఉందన్నారు.చైనా మాంజ ను పూర్తిగా ఉపయోగించ ˇకుండా నిషేదించాలన్నారు.ఒక వేళ అమ్మడం గాని, ఉపయోగించడం గాని చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పండుగ సందర్భంగా ఎవరైనా పేకాట,కోడి పందాలు అడినట్లైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్త




**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ)** స్వామి వివేకానంద ఆశయ సాధనే తమ ప్రధాన లక్ష్యమని మాజీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు.నేటి యువత స్వామి వివేకానంద స్ఫూర్తిని గుండెల్లో నింపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సోమవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బాబుల్ రెడ్డినగర్ లో శ్రీమేధా స్కూల్ వద్ద స్వామి వివేకానంద163 జయంతి వేడుకలను నిర్వహించారు.అందులో భాగంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై స్వామివివేకానంద చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...స్వామి వివేకానంద చూపిన మార్గం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుసం కాళిదాస్, చేడం వెంకటరమణ గుప్త,పల్లపు జగన్, సురేష్ సోమ సందీప్,వలకొండా విజయ్ కుమార్ గుప్తా శ్రీరామ్ జంగీర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు




# ప్రజావాణికి 20ఫిర్యాదులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి12 (సూర్యరేఖ)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్ట కుండ ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని



కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ ఆఫీస్ ను అందరూ అధికారులూ అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులనూ ఆదేశించారు.ఈ



కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను డిప్యూటీ కలెక్టర్ లు,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి12 (సూర్యరేఖ)** ప్రణామ్ వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ఎస్.సి, వయోవృద్ధుల సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య,ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్,డైరెక్టర్ శైలజ వర్చువల్ గా,ఆర్డిఓ రామచంద్ర వయోవృద్ధుల డేకేర్ సెంటర్,ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని,మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,అలాంటి వారికి కాలక్షేపం కొరకు డేకేర్ సెంటర్ నిర్వహించడం



హర్షించ దగ్గ విషయమని తెలిపారు.క్షేత్రస్థాయి అధికారి సాయి మాట్లాడుతూ...డేకేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని సీనియర్ సిటిజన్స్ కొరకు డేకేర్ సెంటర్ నందు టీవీ,ఇండోర్ గేమ్స్,లైబ్రరీ,విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని,స్నాక్స్,పండ్లు అందించబడినని, వయో వృద్దులు ఈ సదుపాయాన్ని వినియోగిం



చుకోవాలని,ప్రణామ్ వయో వృద్ధుల డేకేర్ సెంటర్ గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు అనుష్క,సిడిపిఓ పార్వతి, ఎఫ్ఆర్ఓ సాయి,ఉమెన్ హబ్ కోఆర్డినేటర్ నరసింహులు, జిల్లా సంక్షేమశాఖ సిబ్బంది,తదితరు లు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా చీఫ్ మినిస్టర్ కప్ -2025 టార్చ్ ర్యాలీ

**పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**




**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ)** క్రీడాకారుల్లో స్ఫూర్తిని నింపేందుకు సీఎం కప్ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో క్రీడా ఉత్తేజిత కార్యక్రమాలు ఉత్సాహంగా నిర్వహించారు.అందులో భాగంగా శంషాబాద్ పాత పోలీసుస్టేషన్ నుంచి భారీ టార్చ్ రిలే ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ,రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల క్రీడాకారులను ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు.యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి,దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి విజేతల వరకు అనే నినాదంతో జనవరి 8 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకు జరుగుతున్న ఈ టార్చ్ రిలేలో భాగంగా క్రీడాకారులు,స్థానిక నాయకులతో కలిసి ఆయన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు క్రీడాకారులు,గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రతినిధులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పిరెడ్డిపల్లి గ్రామంలో వివేకానంద జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లాప్రతినిధి,జనవరి12 (సూర్యరేఖ)** భారతదేశ ఔనత్యాన్ని ప్రపంచదేశాలకు చాటిన మహానుభావుడు స్వామి వివేకానంద అని సర్పంచ్ అన్నారు.నారాయణపేట మండలం అప్పిరెడ్డి పల్లి గ్రామంలో సోమవారం స్వామి వివేకానంద163 వ,జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...స్వామి వివేకనందుడు దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచాడని గుర్తు చేశారు.నేటి యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని తెలిపారు.యువత ఆయన ఆశయాలను ఆయన చూపించిన మార్గంలో నడిచి దేశాన్ని అన్ని రంగాలలో ముందు వరుసలో



నిలబెట్టే జ్ఞానాన్ని సంపాదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్ రెడ్డి,వార్డు మెంబర్ రవి,అనిల్,గ్రామ పెద్దలు మాణిక్యప్ప గవినోళ్ళ సంజీవ్,రంగారెడ్డి,హన్మంత్ ఆదివప్ప శంకర్,రాము,గుడిసె నరసింహ ఆంజనేయులు. బొక్కనరసింహ భగవంత్ జైపాల్,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# ఊరికి వెళ్తున్నారా జాగ్రత్తలు తప్పనిసరి సీఐ శ్రీనివాసరావు

**బెల్లంపల్లి,జనవరి12(సూర్యరేఖ)** సంక్రాంతి సెలవులను దృష్టిలో ఉంచుకొని,తమ సొంత గ్రామాలకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని బెల్లంపల్లి ఒకటో పట్టణ సీఐ కె. శ్రీనివాసరావు సూచించారు.ప్రజలు ఖరీదైన బంగారు ఆభరణాలు,నగదు ఇంట్లో ఉంచుకొని ప్రయాణించకూడదని తెలిపారు.అవసరమైతే బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.సొంత గ్రామాలకు వెళ్లే ముందు ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను సురక్షితంగా భద్రపరచి,పగడ్బందీగా తాళాలు వేసుకొని వెళ్లాలన్నారు.ఇంటి ఆవరణలో లేదా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా దొంగతనం జరిగే అవకాశం ఉందని అనిపించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.సెలవులకు వెళ్లే ముందు తమ బీట్ ఆఫీసర్‌ను లేదా పోలీస్ స్టేషన్‌ను సంప్రదిస్తే,ఆఇంటి పరిసరాల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచే అవకాశం ఉంటుందని,దీనివల్ల దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చని అన్నారు.దొంగతనాల్ని గుర్తించడంలో



సీసీటీవీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు తమ ఇళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు సరిగా పని చేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు.ఇంటి చుట్టుపక్కల అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ విధంగా పట్టణ ప్రజలందరూ పోలీసుల సూచనలు పాటిస్తూ, దొంగతనాలకు తావు లేకుండా పోలీస్ శాఖకు సహకరించాలని సీఐ కె.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

## ఇబ్రహింబాగ్,లంగర్ హౌస్ డివిజన్ల ప్రాంత ప్రజలకు బోగి సాయికిరణ్ సంక్రాంతి శుభాకాంక్షలు..

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి 12(సూర్యరేఖ)**సంక్రాంతి పండుగ పర్వదినంను పురస్కరించుకొని కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం యువనాయకుడు బోగి సాయికిరణ్ ఇబ్రహింబాగ్, లంగర్ హౌస్ డివిజన్ల ప్రాంత ప్రజలకు భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.



మకర సంక్రాంతికి ముందు భోగి మంటలు వేసి,చిన్నారులపై భోగిపళ్లు పోస్తారని,మరుసటి రోజు మకర సంక్రాంతికి కొత్తగా వచ్చిన ధాన్యంతో బెల్లం పొంగలి చేసి భగవంతుని నైవేద్యంగా పెడతారని,ఆ మరుసటి రోజున గాలిపటాలను ఎగురవేస్తూ దానిని వేడుకగా జరుపుకుంటారన్నారు. ప్రభుత్వ నిషేధిత,ప్రాణాలను హరించే చైనా మాంజ వాడ కూడదాని,ముఖ్యముగా చిన్న పిల్లలు గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని,పిల్లలను పేదవాళ్ళు దగ్గరుండి గమనిస్తూ ఉండాలని వినోదాల సమయంలో విషాదాలు జరుగకుండ వేడుకలు జరుపుకోవాలని బోగి సాయికిరణ్ ప్రజలకు సూచించారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి కానుకగా 'అంబేద్కర్ ప్రీమియర్ లీగ్'క్రికెట్ టోర్నీ..



**రామాయంపేట,జనవరి11(సూర్యరేఖ)**సంక్రాంతి పండుగను పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 'అంబేద్కర్ ప్రీమియర్ లీగ్'క్రికెట్ టోర్నీని ఘనంగా నిర్వహించనున్నట్లు యూత్ క్లబ్ సభ్యులు తెలిపారు.ఈ టోర్నీ జనవరి 13నుంచి15 వరకు మూడు రోజుల పాటు కొనసాగనుంది.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ టోర్నీలో మొత్తం నాలుగు జట్లు పాల్గొననున్నట్లు,ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు ప్రోత్సాహకంగా విజేత జట్టుకు రూ.20,000, రన్నర్అప్ జట్టుకు రూ.10, 000నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.స్నేహపూర్వక వాతావరణంలో క్రమశిక్షణతో పోటీలు సాగనున్నాయని యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవడంలో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు కీలకమని యూత్ క్లబ్ సభ్యులు అభిప్రాయపడ్డారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం ఐక్యత,సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించేలా ఈ టోర్నీ నిర్వహించబడుతుందని వారు తెలిపారు.ఈ క్రికెట్ టోర్నీ ద్వారా యువతలో ప్రతిభకు వేదిక లభించడమే కాకుండా,సంక్రాంతి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీతారామ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన



**ఉప్పల్,జనవరి12 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని సీతారామ కాలనీలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.కాలనీ అధ్యక్షులు రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్,ల



నేతృత్వంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు.ముగ్గుల పోటీల్లో ప్రథమ,ద్వితీయ,తృతీయ వనజ,రేణుక, నందిని,వైశాలి,పూజిత,లు బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని,ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారని అన్నారు. సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ మహిళకు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు,కాలనీ వాసులకు, పోటీ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ పల్లె రాజ్ కుమార్ గౌడ్, కోలా రవికుమార్ గౌడ్,ఎం.జగన్,బి.శ్రీనివాస్ నర్సిరెడ్డి,సాయిలు,సునీల్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాలనీ మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**హిందూ జాగృతి సమితి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు..**

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి12 (సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ అన్నపూర్ణాదేవి ఆలయం వద్ద హిందూ జాగృతి సమితి అధ్యక్షులు హిందూ జాగృతి సమితి బోడి అశోక్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు,స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఓబిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ కుమార్ గౌడ్,అతిధులుగా మాజీ ఓబీసీ అధ్యక్షులు శ్రీకాటం నరసింహ యాదవ్,గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్,లు హాజరై మహిళలకు ముగ్గుల పోటీలు ప్రారంభించి,స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాలలువేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు పండుగల విశిష్టతలను చాటిచెప్పాలని,ముగ్గుల పోటీలు నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీసే




ప్రయత్నంలో భాగంగానే ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నేటితరం విద్యార్థులకు,యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తితో పాటు,సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పిస్తూ చైతన్యవంతం చెయ్యాలనే తలంపుతో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరత్నం,దేవర శ్రీనివాస్, కరుణకుమారి యాదవ్,ఇంద్రసేనా రెడ్డి,బిజెపి నాయకులు,హిందూ జాగరన్ కమిటీ సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వామివివేకానంద 163వ జయంతిలో పాల్గొన్న కార్పొరేటర్ ఉప్పల్ కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జనవరి12(సూర్యరేఖ)** దస్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఉప్పల్ చాకలి బస్తీలోని స్వామి వివేకానంద కమిటీ హాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్వామి వివేకా నంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... యువతకు ప్రేరణ అయిన మహానుభావుడు స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస శిష్యుడిగా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొంది,భారతదేశపు గొప్ప సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేసిన మహాపురుషుడు ఆయన మనకు బోధించినది ఒక్కటే--శరీర బలం, మానసిక బలం,ఆధ్యాత్మిక బలం కలిసినప్పుడే నిజమైన వ్యక్తిత్వం తయారవు తుంది. విద్య అనేది కేవలం ఉద్యోగానికి కాదు, జీవితాన్ని నిర్మించడానికి అని రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పోజి మధుచారి సల్ల ప్రభాకర్ రెడ్డి,ముదిగొండ రవి,బూత్కూరి రాజేష్ గౌడ్,నాగుల సురేష్ నేత,బూత్కూరి నవీన్ ఎరా రాకేష్ ,బూత్కూరి సాయినాథ్ గౌడ్,రాజు నర్సింగ్,శ్రీనివాస్ రవీందర్ బూత్కూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం,జనవరి12 (సూర్యరేఖ)** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఖమ్మం సారధినగర్ కు చెందిన ఎస్.కే.అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారికంగా కారం,పిండీ మిల్లు నడుపుతున్నారని,దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈమిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా,ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే. వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని,వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే.రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు తెలిసిందని,తనకు అర్హత ఉన్నందున ఆపోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా,కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమం



గా నిర్వహిస్తున్న బెల్టుషాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ,జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓకె. శ్రీనివాస రావు,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సర్కార్ గృహాజ్యోతి పథకంతో లబ్ధిదారుల హర్షం

**నెమలి అనిల్ కుమార్**

**200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంలేఖల పంపిణీ కార్యక్రమం**

**ఉప్పల్,జనవరి12 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చుతూ గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ పథకం అమలులో భాగంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మల్లాపూర్ డివిజన్ లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించి జీరో బిల్ పొందిన ప్రజలకు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం అమలవడంతో పేద,మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ ఖర్చు భారం గణనీయంగా తగ్గిందని ఈ సందర్భంగా మల్లాపూర్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.సుబ్బారావు,ఏడి ఈ.దశరథ, ఎ.ఈ విజయ,అధ్యక్షులు కప్పర సాయి,కోయగూర



బాలరాజ్ గౌడ్,ముజీబ్,వి.శ్రీనివాస్ పర్వతాలు డి.సాయి, విద్యుత్ లైన్ మెన్లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి12 (సూర్యరేఖ)** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మహాత్మజ్యోతి రావు పూలే యువమంచ్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఎం.గురుచరణ్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురుచరణ్ మాట్లాడుతూ.. దేశ విదేశాల నుంచి వచ్చిన వేలాది మంది ప్రతినిధులలో వివేకానందుడు హిందూమత ఆధ్యాత్మికతను,సార్వత్రిక సౌభ్రాతృత్వాన్ని చాటి చెప్పి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని, అద్భుతమైన ఉపన్యాసంతో అందరినీ ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువసేన అధ్యక్షులు జి.నరేష్ తదితరులు పాల్గొని మహనీయునికి నివాళులు అర్పించారు.

## స్వామి వివేకానందునికి నివాళులు అర్పిస్తున్న కార్పోరేటర్ బోయిని దర్శన్ ..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి12(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ జియాగూడ డివిజన్ కార్పోరేటర్ బోయిని దర్శన్ పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకొంటూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఏటా జనవరి 12న జరుపుకునే జాతీయ యువజన దినోత్సవం,భారత యువత భవిష్యత్తుపై మరోసారి లోతైన చర్చకు దారి తీస్తోందని,దేశ యువతే రేపటి భారతానికి పునాది అన్న నమ్మకాన్ని వివేకానందుడు ఎప్పుడూ వ్యక్తం చేశాడని అన్నారు. యువత మనస్సుల్లో దాగి ఉన్న నైతిక,మేధో,సామాజిక శక్తే దేశ గమనాన్ని మార్చగలదని ఆయన విశ్వసించాడని గుర్తు చేసారు. ఆయన విద్యపై పెట్టిన దృష్టి కేవలం పాఠ్యాంశాలు,పరీక్షల వరకే పరిమితం కాలేదని వ్యక్తిత్వ వికాసం,ఆత్మవిశ్వాసం స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యం ఇవే నిజమైన విద్య లక్ష్యాలని ఆయన స్పష్టంగా చెప్పారని,నేటి వేగంగా మారుతున్న ప్రపంచంలో ఈ ఆలోచనలు మరింత ప్రాసంగికంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో అన్ను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గున్ముక్ల లో ఘనంగా వివేకానంద జయంతి.. విజేతలకు బహుమతులు అందజేత



**ధన్వాడ,జనవరి12 (సూర్యరేఖ)** ధన్వాడ మండలం గున్ముక్లలో సోమవారం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో వివేకానందుల చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులర్పించారువివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్లో విజేతలైన వారికి బహుమతులను అందించారు. బహుమతుల దాత గుండు వెంకటరాములు అందించారు. మొదటి బహుమతి కింద ఐదు వేల రూపాయల నగదు... రెండవ బహుమతి విజేతగా 3000 రూపాయల నగదును అందించారు ఈ కార్యక్రమంలో నర్సింలు రవి శ్రీకాంత్ రాజు ఆంజనేయులు సుధాకర్ గౌడ్, ఆంజనేయులుగౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## ఆటో బైకు డీ వ్యక్తికి తీవ్ర గాయాలు..

**నిజాంపేట,జనవరి12 (సూర్యరేఖ)** గ్రామ శివారులోని మల్కాచెరువు కట్ట కింద ఆదివారం రాత్రి ఆటో బైక్ ఢీకొన్న సంఘటనలో నగరం గ్రామానికి చెందిన కొమ్మట రాజేష్,కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు నిజాంపేట పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు 108 అంబులెన్స్ కు సమాచారాన్ని అందించి గాయాలైన రాజేష్ ను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# స్వామి వివేకానంద ఆశయ సాధనకు కృషి చేయాలి





## చిలుకానగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్

**ఉప్పల్,జనవరి12 (సూర్యరేఖ)** చిలుకానగర్ లోని స్వామి వివేకానంద యువక్ సంఘ్ ఆహ్వానం మేరకు చిలుకనగర్ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ హాజరై స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ ను స్వామి వివేకానంద యువక్ సంఘం ప్రతినిధులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు, బురుగుల రమేష్,ఓట్స్ పెంటయ్య నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్ గండికోట గణేష్,మంచాల రఘు దండుగల శంకర్,శివ,బి.ఎం.కిరణ్,యువత గండికోట భరత్ కుమార్,నరేష్,సందీప్,పి.స్వామి, సురేష్ సోనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలుకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ వివేకానంద యువతకు ప్రేరణగా నిలిచిన మహనీయుడని,ఆయన బోధనలు దేశాభివృద్ధికి మార్గదర్శకమని అన్నారు. యువత వివేకానందుని ఆదర్శాలను జీవితంలో అమలు చేసి సమాజ సేవలో ముందుండాలని పేర్కొన్నారు.

# వివేకానంద ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జనవరి12 (సూర్యరేఖ)** స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ చౌరస్తాలో సోమవారం ఘనంగా జయంతి ఉత్సవాలు ఉప్పల్, చిలుకనగర్ స్వామి వివేకానంద యువక్ సంఘ్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై,స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వామి వివేకానంద యువతకు ఇచ్చిన సందేశాలు నేటి తరానికి ఎంతో ప్రేరణనిస్తాయని తెలిపారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, స్వామి వివేకానంద ఉప్పల్,చిల్కానగర్ యువక్ సంఘ్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి,కార్యదర్శి వారి కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజకుమార్,ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,జల్లి మోహన్,అశోక్,కోలరవి ఎండీ షఫీ ఎండీ మహమ్మద్ హనీఫ్,రవీందర్ గౌడ్ సుందర్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణగౌడ్, పెద్ద పెంటన్న, జిల్లాల ప్రవీణ్, బాలేందర్ కుమార్,నర్సింగ్ నేత, సకినాల చందు ఫరీద్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# కల్లూరు మున్సిపాలిటీ తుదిఓటర్ల జాబితా విడుదల



**ఖమ్మం,జనవరి12(సూర్యరేఖ)**కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎం.రామచంద్రరావు సోమవారం ముసాయిదా ఓటర్ల తుది జాబితాను అధికారికంగా విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 18,866గా నమోదు కాగా..ఓటర్ల వివరాలను పారదర్శకంగా వెల్లడించడమే లక్ష్యంగా,ఓటర్ల జాబితాలో వచ్చినటువంటి అభ్యంతరాలను పరిశీలించి ఈ ముసాయిదాను సిద్ధం చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు,40 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఓటర్ల వివరములు మొత్తం 18,866 ఓటర్లలో మహిళలు 9,785 మంది ఉండగా,పురుష ఓటర్ల సంఖ్య 9,081గా తెలపటం జరిగింది. ప్రకటన వెలువడిలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు,వార్డ్ ఆఫీసర్స్ ,బిల్ కలెక్టర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్ద చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

**ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నేతలు**



**ఉప్పల్,జనవరి12(సూర్యరేఖ)** రామంతాపూర్ పెదచెరువులోని గుర్రపు డెక్కను తక్షణం తొలగించాలని,హబ్సిగూడ డివిజన్లో దోమల బెడద పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ నాయకులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. హబ్సిగూడ డివిజన్లో అన్ని కాలనీలలో విపరీతమైన దోమల బెడద ఉన్నదని, ప్రజలు రాత్రిపూట దోమల బాధ తట్టుకోలేకుండా అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ కు వివరించారు. తక్షణం చర్యల్లో భాగంగా అన్ని కాలనీలో దోమల మందు కొట్టేయాలని, చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్య కార్మికులు పనిచేసే విధంగా చూడాలని జిహెచ్ఎంసి కమిషనర్ ను ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి తవిడబోయిన గిరిబాబు(కంటెస్టెడ్ కార్పొరేటర్) రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,ఉప్పల్ ఏబ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళిగౌడ్,పబోజు నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు. స్పందించిన డిసి ఏఈ నరేష్ రెడ్డికి సమస్యపరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.

## శ్రీకేసరి అసోసియేషన్ నూతన సమత్సర క్యాలండర్ ఆవిష్కరణ..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి12(సూర్యరేఖ)**సాహుకారి కార్వాన్ లోని బంజావాడి ప్రాంతంలో గల శివ బాలాంజనేయ దేవాలయం వేదికగా శ్రీకేసరి అసోసియేషన్ నూతన సమత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంతోష్ గురుస్వామి శ్రీకేసరి అసోసియేషన్ అధ్యక్షుడు సిరందాస్ గోపాల్,ఉపాధ్యక్షుడు బొల్లి యాదగిరి,ప్రధాన కార్యదర్శి కె.బాలకృష్ణ,కోశాధికారి మంగళి కృష్ణ సంయుక్త కార్యదర్శులు గంజి జనార్ధన్,లు పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించి శ్రీకేసరి అసోసియేషన్ నూతన సమత్సర క్యాలండర్ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆంజనేయ స్వామివారి ఆలయంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివార్లకు పూజలు నిర్వహిస్తూ,వైభవంగా అభిషేకం,తమలపాకులతో అభిషేకం ప్రత్యేకకంగా నిర్వహించి సేవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట యాదయ్య,పి. శ్రీశైలం,సభ్యులు ఎస్.సంతోష్, సలహాదారులు అడికే రమేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి..

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,జనవరి12(సూర్యరేఖ)**జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని,ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో పేకాట, కోడిపందాలపై పటిష్ట నిఘా..

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**మంచిర్యాల,జనవరి12 (సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ పరిధుల్లో పేకాట,కోడి పందాలు ఇతర చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమిషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆకస్మిక వాహన తనిఖీలు,నాకాబందీలు నిర్వహించడంతో పాటు జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గుర్తించిన కీలక ప్రదేశాలలో సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేసినట్లు తెలిపారు. అదేవిధంగా కమిషనరేట్ సరిహద్దు జిల్లాలు,ఇతర రాష్ట్రాల్లోని పోలీస్ స్టేషన్‌లతో సమన్వయం ఏర్పాటుచేసి సంయుక్తంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పేకాట, కోడిపందాలు లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే, మట్టా రాగమయి





**ఖమ్మం,జనవరి12(సూర్యరేఖ)** కల్లూరు పట్టణం మార్కెట్ యార్డ్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా కల్లూరు పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు జరిగిన సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను వీక్షించి, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి,ముగ్గులు పోటీలో విజేతలుగా నిలిచిన మహిళలకు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి బహుమతులు అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కల్లూరు మండలం పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు.అనంతరం కల్లూరు మార్కెట్ యార్డ్ లో సంక్రాంతి పండగ సంబరాల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మహిళలతో కలిసి ఆటపాటలు పాడిన సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు కల్లూరు మండలం,కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మహిళ నాయకులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్




**ఖమ్మం,జనవరి12(సూర్యరేఖ)** కల్లూరు మున్సిపల్ పరిధిలోని పుల్లయ్య బంజర్,అన్ని వార్డుల్లో స్వయంగా ఇంటింటికి వెళ్లి 15మంది లబ్ధిదారులకు రూ.15,01లక్షల విలువ గల కళ్యాణ లక్ష్మి,సీఎంఆర్ఎఫ్,చెక్కులు 23మందికి 6,03,500/-రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అందించారు.చెక్కులు అందించడమే కాకుండా,ఆ కుటుంబ ఆరోగ్య సంక్షేమ వివరాలు కూడా తెలుసుకుంటూ,కల్లూరు పట్టణంలోని వార్డులోని ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అందుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు.కళ్యాణ లక్ష్మిచెక్కులు అందుకున్న లబ్ధిదారి కుటుంబాల్లో చిరునవ్వులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్య మంత్రి బట్టి మంత్రులు తుమ్మల,పొంగులేటి ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపాలిటీలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎన్నుకొని వారిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు, పుల్లయ్య బంజర గ్రామంలో పెద్దబోయిన నరసింహారావు ఇంటి వద్ద తేనేటీ విందు స్వీకరించి, చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు,కల్లూరు పులి సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర్,ఎస్సైజి. హరిత,వాసిని కిషోర్,మాడిశెట్టి వెంకటేష్,పెద్ద బోయిన సాయి,బుర్రి శీను జక్కు కృష్ణయ్య,రంగు లక్ష్మణరావు,కృష్ణంశెట్టి కొండలు,బోబోలు కృష్ణయ్య, సాయిని రవి, పెద్ద బోయిన విజయ్ బుర్రి లక్ష్మీనారాయణ,పెద్ద బోయిన వెంకీ బందెల రాధాకృష్ణ,బుర్రి కనకయ్య కల్లూరు పట్టణం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## గంజి రఘునాథ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి12(సూర్యరేఖ)** స్వామి వివేకనంద 163వ జయంతిని పురస్కరించుకోని కార్వాన్ కేసరి హనుమాన్ దేవాలయ ప్రాంతం వేదికగా భారతీయ జనతా పార్టీ గోల్కొండ జిల్లా కౌన్సిల్ సభ్యుడు,కార్వాన్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు గంజి రఘునాథ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం మహిళలకు ప్రాధాన్యత నిస్తూ ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్,అతిధులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి,గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల అనంతకృష్ణ,బీజేవైఎం గోల్కొండ జిల్లా ఉపాధ్యక్షులు ఠాకూర్ హీరో సింగ్,బిజెపి కార్వాన్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ కట్ల అశోక్,కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగదీష్ కుమార్,ఉపాధ్యక్షులు మోరే వెంకటేష్,లు పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా గంజి రఘునాథ్ మాట్లాడుతూ. వివేకానందుని జీవితం యువతకు ఆదర్శప్రాయం అన్నారు. మహిళలకు ప్రాధాన్యత నిస్తూ ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అరవింద్ కుమార్,సుధాకర్, సందీప్, గోవిందా,అంబటిఅభిలాష్,కార్తీక్, టిల్లు,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం



**నిజాంపేట,జనవరి12(సూర్యరేఖ)** మండల పరిధి లోని నార్లాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటువంటి గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటుకు సంబంధించి లబ్ధిదారులకు బాండ్ పేపర్లను అందజేస్తుందని గ్రామ సర్పంచ్ బత్తులంప్పన్న అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ అమర సేనారెడ్డి హాజరై లబ్ధిదారులకు బాండ్ పేపర్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా,గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం..ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బులు పిల్లల చదువుల ఆరోగ్యం కుటుంబ అవసరాలకు ఉపయోగించ వచ్చు ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం అన్నారు.200 యూనిట్లు అమలు కానీ వారు ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను ఎమ్మెల్యే డా.మైనంపల్లీ రోహిత్ రావు,హన్మంతరావు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చోరవతో మన రాష్ట్రంని అభివృధి పథంలో నడిపిస్తూన్నారని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమ్మరి రామచెంద్రం వార్డ్ సభ్యులు కమ్మరిరవి,నరేష్, ల్యాగల ధర్మ రెడ్డి,సంగు స్వామి,లింగం,నాగరాజు, ప్రవీణ్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన బీఆర్ఎస్ రాష్ట్ర నేత సాయిజన్ శేఖర్

**కన్సోలేషన్ బహుమతులు ప్రధానం చేసిన ఎ2జెడ్ శ్రీనివాస్ రెడ్డి**



ఉప్పల్,జనవరి12 (సూర్యరేఖ) హెచ్ఎంటినగర్ డివిజన్ సరస్వతినగర్ లో సోమవారం నాచారం ఆర్ బిఎల్ బ్యాంకు వారి సౌజన్యంతో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు.పోటీలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకులు బహుమతులు ఏర్పాటు చేయడం జరిగింది. బహుమతులను అందజేయడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.అలాగే పోటీలో పాల్గొన్న మహిళలందరికీ ఎ2జెడ్ శ్రీనివాస్ రెడ్డి కన్సోలేషన్ బహుమతులను అందజేయడం జరిగింది.బాపూజీనగర్,సరస్వతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వనం జయరాజ్ హనుమంతరావు రవికాంత్, నాగభూషణం వెంకటేష్ బ్యాంకు మేనేజర్ మహేందర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు..



**నిజాంపేట,జనవరి12(సూర్యరేఖ)** మండలం వెంకటాపూర్ (కె) గ్రామపంచాయతీలో సోమవారం సర్పంచ్ ముత్యాల సరిత అధ్యక్షతన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో గ్రామంలో బాల్య వివాహాల,బాలల హక్కులు,పిల్లల పరిరక్షణ గురించి చర్చించడం జరిగింది.బాల్య వివాహాలు జరగకుండా బడి బయట పిల్లలను బడిలో చేర్పించేలా చూడాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిసి సూపర్వైజర్ లక్ష్మి, కార్యదర్శి ప్రేమ,ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంఎల్ హెచ్పి,ఏఎన్ఎంలు,అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడలో మొదటి గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం..



**నిజాంపేట,జనవరి12(సూర్యరేఖ)** మండలం చల్మెడ గ్రామంలో సోమవారం నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం మొదటి సాధారణ సమావేశం నిర్వహించామని గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామపంచాయతీ పాలకవర్గం మొదటి సాధారణ సమావేశంలో గ్రామంలో కావలసిన మౌలిక సదుపాయాల గూర్చి చర్చించుకున్నామని,గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని తెలిపారు.గ్రామంలో ప్రజలు గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి గృహ జ్యోతి పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు బాండ్ పేపర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్,కార్యదర్శి వెంకటనరసింహారెడ్డి, గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి బాండ్ పేపర్ల పంపిణీ..

**విద్యుత్ ఏఈ గణేష్..**




**నిజాంపేట,జనవరి12(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత కరెంటును అందిస్తున్న నేపథ్యంలో లబ్ధిదారులకు బాండ్ పేపర్లను అందజేస్తున్నామని విద్యుత్ ఏఈ గణేష్ తెలిపారు.ఈ సందర్భంగా లైన్మెన్ రమేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి గృహ జ్యోతి పథకం కింద ఉచిత 200 యూనిట్ల కరెంటు లబ్ధిదారులకు చేరుతుందా లేదా అనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచిత కరెంటు సంబంధించి బాండ్ పేపర్లను లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు.ఎవరికైనా జీరో బిల్లు రాకపోతే ఎంపీడీవో కార్యాలయంలో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కరెంట్ వినియోగదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ స్వామి ఆర్పి మధు,ఆర్టిజన్ మధు,మాజీ పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, తాళ్లపల్లి రామకృష్ణ,రాజు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కంసాన్ పల్లిలో ఘనంగా వివేకానంద జయంతి..



**ధన్వాడ,జనవరి12 (సూర్యరేఖ)** ధన్వాడ మండలం కంసాన్ పల్లి గ్రామంలో సోమవారం వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వివేకానంద ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురువ రవి వివేకానందుని యొక్క చరిత్రను వివరించారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ వరలక్ష్మి,బిజెపి మండల అధ్యక్షులు శివరాజ్, తో పాటుగా పలువురు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి**





**ఉప్పల్,జనవరి12(సూర్యరేఖ)**ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని చేస్తుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం హబ్సిగూడ డివిజన్లో 200 ఉచిత విద్యుత్ పొందిన లబ్ధిదారులకు కార్డులను ఆయన విద్యుత్ శాఖ అధికారులు,నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడా డివిజన్ గాంధీ గిరిజన బస్తిలో గృహ జ్యోతి పథకం లబ్ధిదారులు వేల కుటుంబాలు ఉన్నాయని అన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. హబ్సిగూడ డివిజన్ లో గృహలక్ష్మి పథకం కింద వేల కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు. హబ్సిగూడ డివిజన్ లో డిప్యూటీ సీఎం,విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్ ను గృహ జ్యోతి లబ్ధిదారులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సిగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు.అర్హులై ఉండి నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ ను వినియోగించిన పేద,మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లుగా ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ రెడ్డి తెలిపారు.ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ దశరథ్ ఏఈ గణేశ్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయకుమార్,ఎస్టిసెల్ అధ్యక్షులు గణేశ్ నాయక్,డివిజన్ ప్రధాన-కార్యదర్శి దేవాదాయ ధర్మాదాయశాఖ డైరెక్టర్ ధర్మేంద్ర నాయక్ (ధర్మా), ఎస్సి.సెల్ సోలమన్ బాబు,కిషన్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న, హబ్సిగూడ రామాలయం చైర్మన్ చింతల బాబు రావు,మల్లునాయక్,రమేష్ డివిజన్ సెక్రటరీ సుమన్ నాయక్ లింగం నాయక్ ధర్మరాజు సాయికిరణ్, లక్ష్మీనారాయణ,సాయి,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు న్యాయం చేస్తా ఎమ్మెల్యే వినోద్







**బెల్లంపల్లి,జనవరి12(సూర్యరేఖ)** జర్నలిస్టులపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బెల్లంపల్లి నియోజకవర్గానికి చెందిన జర్నలిస్టులు ఎమ్మెల్యే వినోద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు ధర్నా నిర్వహించి,సదరు నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ...జర్నలిస్టులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మీడియా స్వేచ్ఛను హరించే ప్రయత్నాలను సహించబోమని,జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధుల పై ఉందన్నారు.తమకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఆపేది లేదని జర్నలిస్టు సంఘాల నేతలు స్పష్టం చేశారు.విధుల నిర్వహణలో జర్నలిస్టులకు ఆటంకం కలిగిస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. బెల్లంపల్లిలో ఏ విలేకరులకు ఆపద వచ్చిన విలేకరులు అందరు కలిసికట్టుగా ఒక తాటిపై రావడం హర్షనీయమని,ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారిని ఇలా మాట్లాడడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు

# రామాంతపూర్ చిన్న చెరువులో ముగ్గుల పోటీలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి**





**ఉప్పల్,జనవరి12(సూర్యరేఖ)** సంక్రాంతి సంబరాలలో భాగంగా రామాంతపూర్ వర్కింగ్ ప్రిసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం సోమవారం రామాంతపూర్ చిన్న చెరువులో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని,ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంగా ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి ముగ్గురు విజేతలు సృజన,సాకేత,నవ్యశ్రీ గార్లకు బహుమతులు అందజేయడం జరిగింది.అలాగే పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది.సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతీ మహిళకు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులకు,కాలనీ వాసులకు, పోటీ నిర్వాహకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తౌఫిక్,రఫిక్, వల్లపు శ్రీకాంత్ యాదవ్,జల్లీల్ పాషా,శ్రావణ్ రెడ్డి,రాజి రెడ్డి,పూస సతన్న గరిక సుధాకర్,, ఉపేందర్ రెడ్డి నరసింహారెడ్డి ముత్యాల బాబు, శామ్యూల్,బుల్లెట్ అశోక్ మిట్టు,హరీష్,సందీప్, భాస్కర్,కాశమల్ల శంకర్ సతీష్ గౌడ్ జిల్లు అశోక్, శ్రీనివాస్ గౌడ్ పెంటయ్య యాదగిరిరెడ్డి,ఉదయ్,జి. స్వామి కె.స్వామి శాగ శ్రీధర్ నయీం చింటూ యోగి మెంగా రవి చింటూ గౌతమ్,కిరణ్, శరత్ కిషోర్ హరీష్ రెడ్డి,విజయ్,కన్న యాదవ్, మల్లేష్ యాదవ్ సంజీవ,రాజు కుమార్ సలీమ్, మల్లికార్జున్ మెంగా శోభ అంబికా బెజ్జం శోభ ఒనవీన్ శ్రేయాస్ రామకృష్ణ.సాయి మణి మల్లి బాలరాజుకాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ముగ్గుల పోటీలు..



**చెన్నూర్,జనవరి12(సూర్యరేఖ)** భీమారంలోని కోదండ రామాలయంలో సంక్రాంతి సందర్భంగా సోమవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.పండుగ కళ ఉట్టిపడేలా రంగురంగుల ముగ్గులతో ఆలయ ప్రాంగణాన్ని ముగ్గులతో అలంకరించారు.పోటీల్లో గ్రామంలోని మహిళలు,యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.రంగురంగుల ముగ్గులతో ఆలయ పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సాంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించిన ముగ్గులు అందరి ప్రశంసలు అందుకున్నాయి.ఈ కార్యక్రమంతో గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి.అనంతరం విజేతలకు సర్పంచ్ విజయలక్ష్మి బహుమతులను ప్రదానం చేశారు.

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం లేఖల పంపిణీ చేసిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్



**ఉప్పల్,జనవరి12 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చుతూ,గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. ఈ పథకం అమలులో భాగంగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సహకారంతో రామంతపూర్ డివిజన్ లో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్,విద్యుత్ శాఖ అధికారులతో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించి జీరో బిల్ పొందిన ప్రజలకు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పథకం అమలవడంతో,పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పై విద్యుత్ ఖర్చు భారం గణనీయంగా తగ్గిందని ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ నామ్ రాజిరెడ్డి,బెస్త భాస్కర్, పూస సత్తయ్య,మహమ్మద్ నయీమ్,లఘుసాని శ్రీనివాస్ గౌడ్,మధు సూరి ఐకాన్ స్వామి,సాయి,మహమ్మద్ జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ధన్వాడలో ఘనంగా వివేకానంద జయంతి జయంతి వేడుకలు పాల్గొన్న యువకులు



**ధన్వాడ,జనవరి12(సూర్యరేఖ)** మండల కేంద్రమైన ధన్వాడలో సోమవారం శ్రీశిరిడి సాయి వినాయక సాయి..హిందు వాహిని శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని ఘనంగా జరుపుకున్నారు.శివాజీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వివేకానంద జయంతిలో పలువురు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానందుని చరిత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం సభ్యులతోపాటు బిజెపి ఏబీవీపీ హిందూ వాహిని ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పని చేస్తుంది..

**ఎమ్మెల్యే వినోద్**



**బెల్లంపల్లి,జనవరి12(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే వినోద్ అన్నారు.ప్రజల అవసరాలు,సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు.రానున్న మున్సిపాలిటీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సోమవారం ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 34వార్డులలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రతి వార్డులో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని,ప్రజల నమ్మకాన్ని మరింత పెంచాలని తెలిపారు.పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కార్యకర్తల కృషి,ప్రజల మద్దతుతో మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వంజరి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ..



**నిజాంపేట,జనవరి12(సూర్యరేఖ)** వంజరి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను వంజరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదగని వెంకటేశం ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లోని రామక్కపేట,లచ్చపేట కమ్మర్ పల్లి,గ్రామాలలో సోమవారం వంజరి సంఘ సభ్యులకు నూతన సంవత్సర క్యాలెండర్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం రాష్ట్ర వంజరి సంఘం తరపున క్యాలెండర్ ను అందజేస్తున్నామని వంజరి కుల సంఘ అభివృద్ధికి తోడ్పడుతమని తెలిపారు.

# రామంతాపూర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్**





**ఉప్పల్,జనవరి12(సూర్యరేఖ)**రామంతాపూర్ డివిజన్,మినీ ట్యాంక్ బండ్ వద్ద సామాజిక సమరత వేదిక రామంతపూర్ నగరం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వీఎస్ఎస్ ప్రభాకర్ విచ్చేసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ. వివేకానందుని ఆశయాలు,బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని భారత ప్రభుత్వం1984లో ఆయన జయంతిని'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించిందని అప్పటినుండి దేశవ్యాప్తంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారని మరియు నేటి యువత వివేకానందుని అడుగుజాడల్లో నడుస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు తిండేరు హనుమంతరావు ముత్తినేని జగదీష్,రేవు నరసింహ కురుమ వేములకొండ సోమశేఖర్ గౌడ్,వల్లపు జగన్ యాదవ్,గడ్డం సాయికిరణ్,ఆర్ఎస్ఎస్ ప్రముఖులు తీర్థ,పురుషోత్తం,జగదీష్,శ్రీనాథ్ రెడ్డి భరత్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడవి జంతువు మాంసం స్వాధీనం










**రామాయంపేట,జనవరి12(సూర్యరేఖ)** రామాయంపేట మండలం దంతేపల్లి గ్రామంలో అడవి జంతువు మాంసం అక్రమంగా విక్రయిస్తున్న వారిపై ఫారెస్ట్,పోలీస్ అధికారులు దాడులు నిర్వహించారు.ఆదివారం అడవి జంతువు మాంసం విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం అందడంతో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుద్బుద్దిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం గ్రామానికి చేరుకుని తనిఖీలు చేపట్టింది.ఈ తనిఖీల్లో భాగంగా ఓ ఇంట్లో పెద్ద మొత్తంలో అడవి జంతువు మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు.అక్రమంగా మాంసం నిల్వ చేసి విక్రయానికి సిద్ధంగా ఉంచినట్లు అధికారులు గుర్తించారు.సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టగా,మరిన్ని వివరాలు వెలుగులోకి రావచ్చని తెలిపారు.అడవి జంతువుల వేట, మాంసం విక్రయం చట్టరీత్యా నేరమని అధికారులు హెచ్చరిస్తూ,ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ప్రణాళికాశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**





**మంచిర్యాల,జనవరి12(సూర్యరేఖ)** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ప్రణాళికాశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల,షెడ్యూల్డ్ తెగల మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.ఎండి గణపతిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి.అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్.సి.ఎస్. టి.బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా 79పాఠశాలలు మంజూరు కాగా 76పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు.ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని,ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని,వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు,సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 3యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని,టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలో పనులు మొదలు అయ్యాయని,మిగతా పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు..

**కామారెడ్డి,జనవరి12(సూర్యరేఖ)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో పాత రాజంపేట సరంపల్లె గ్రామాలలో సోమవారం తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు సిసి రోడ్డు పనులుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అన్నారు.ఆరో వార్డు కౌన్సిలర్ ఆకుల రూప రవికుమార్ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్నాడని ఆయనను అభినందించారు. రవికుమార్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ ఇలా నుండి కాంగ్రెస్ పార్టీలో 30మంది చేరారు.పార్టీలో చేరిన వారు కొత్తూరు పెద్ద నరసయ్య,మామిండ్ల మారుతి,ముల్కరాజు,గుడిసె ప్రవీణ్,పోలు నరేష్,పోలు నర్సింలు,ముల్క సుదర్శన్ గొడుగు సుధాకర్,గొడుగు నర్సింలు,సాకలి రాజయ్య,మామిళ్ల రవి,గుడిసె దశరథ్,అల్వాల ప్రవీణ్,మామిండ్ల శ్రీనివాస్



తో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు చేరారు.వీరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు

## కురుమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్-2026 ఆవిష్కరణ..



**ఉప్పల్,జనవరి12(సూర్యరేఖ)**రామంతపూర్ వెంకటరెడ్డినగర్ లో కురుమ సంఘం నూతన క్యాలెండర్-2026ను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి వెంకట్ రెడ్డినగర్ కురుమ సంఘం అధ్యక్షులు గొటికే సత్తయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కురుమ సంఘం సెక్రటరీ గొరిగె మల్లేష్,ఉప్పల్ జోన్ కురుమ సంఘం అధ్యక్షులు రేపు కృష్ణయ్యలు హాజరయ్యారు.కురుమ సంఘం జనరల్ సెక్రటరీ సుద్దాల సురేష్,ప్రోగ్రామ్ ఇన్చార్జిగా బాధ్యతలు వహించగా కోశాధికారి బడపట్ల ఎల్లయ్య వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు,కుల పెద్దలు,సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ..



**చెన్నూర్,జనవరి12((సూర్యరేఖ)** స్వామి వివేకానంద స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని 201617పదవ తరగతి విద్యార్థులతో కలిసి ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వామి వివేకానంద జీవితం,ఆయన బోధనలు, యువతకు ఇచ్చిన సందేశాలపై ప్రసంగాలు చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విజయ్ మాట్లాడుతూ...స్వామి వివేకానంద యువతకు మార్గదర్శిగా నిలిచారని,ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ముఖ్యంగా 201617బ్యాచ్ విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ వేడుకలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ,దేశ సేవ పట్ల ఆసక్తిని పెంపొందించాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మచ్చ చంద్రశేఖర్,ఏలే విజయ్ విద్యార్థులు మరియు స్థానికులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అభివృద్ధి పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన..



**కామారెడ్డి,జనవరి12 (సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.సోమవారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించి,కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు.షబ్బీర్ అలీ 6వవార్డు (సరంపల్లి పాత రాజంపేట)లో అంతర్గత రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ పనులు ప్రారంభించారు.అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామని,అభివృద్ధిలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.సిసి రోడ్లు డ్రైనేజీలు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించామన్నారు.మేము చేసిన అభివృద్ధిని చూపిస్తూనే ప్రజల ముందుకు వస్తున్నాం..విద్వేష ప్రసంగాలు ఎవరి కడుపు నింపవు,అవి మనుషుల మధ్య దూరాన్ని మాత్రమే పెంచుతాయి..రెచ్చగొట్టే మాటలకు మోసపోకుండా,అభివృద్ధి చేసే కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి.అభివృద్ధి మా అజెండా మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యం..మేము చేసిన పనులను చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నాం.. మతాల మధ్య విద్వేషాలు సృష్టించే వారికి ఓటుతో బుద్ధి చెప్పి,వారిని ఇంటి వద్దే కూర్చోబెట్టాలని తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ,నిత్యం అందుబాటులో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు తెలుపండి అని తెలిపారు.కామారెడ్డి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పలు సంక్షేమ,అభివృద్ధి పథకాలను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు.

# రామాయంపేటలో..కన్నుల పండుగగా నవ కుండాత్మక సుదర్శన యాగం









**హాజరైన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు..**

**రామాయంపేట,జనవరి12(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలో నరసింహా స్వామి గుట్టపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహాస్వామి క్షేత్రంలో ఆలయ పునర్ నిర్మాణ ఉత్సవాలలో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజు గుప్త ఆధ్వర్యంలో చేపట్టిన నవకుండాత్మక యాగం విజయవంతమైంది.గుట్ట వద్దకు తండోప తండాలుగా ప్రజలు తరలివచ్చి నరసింహాస్వామి దర్శనం చేసుకుని తరించారు. ఒక రోజంతా ప్రత్యేక పూజలతో ఆప్రాంతం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. హోమాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో కొనసాగించారు ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నవకుండాత్మక సుదర్శన నరసింహా హోమాన్ని అర్చకులు ఘనంగా జరిపారు.ఆలయ పునర్నిర్మాణ పనుల నిమిత్తంలో చేపట్టిన విశేష పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. పునర్నిర్మాణంలో భాగంగా 11మంది వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రతువులో 50జంటలు పాల్గొన్నాయి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం వద్ద నిర్వహిస్తున్న నవకుండాత్మక సుదర్శన నరసింహ హోమం కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే,లకు నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం లక్ష్మీనరసింహ స్వామికి వారు ప్రత్యేక పూజ నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకొని హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లోక కళ్యాణర్థం శ్రీలక్ష్మీ నరసింహస్వామి నవకుండాత్మక సుదర్శన నరసింహ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని,స్వామివారి కృపా కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలపై ఉండాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాతరావు,అరుణార్తి వెంకటరమణ,మెదక్ కు చెందిన ఉప్పల రాజేష్, మాజీ జడ్పిటిసి సరాఫ్ యాదగిరి,పార్టీ నాయకులు చింతల స్వామి.ముత్యంరెడ్డి ఎనిశెట్టి అశోక్ గుప్తా. దేమే యాదగిరి విప్లవ కుమార్ మహంకాళి దేవాలయ కమిటీ డైరెక్టర్ సంతోష్ కుమార్ తో పాటు పోచమ్మల అశ్విని శ్రీనివాస్ బైరం కుమార్, సుంకోజు దామోదర్,తదితరులు పాల్గొన్నారు, రామాయంపేట మండల కేంద్రంలో నరసింహ స్వామి గుట్టపై వెలసిన శ్రీలక్ష్మీనరసింహాస్వామి క్షేత్రంలో ఆలయ పునర్ నిర్మాణ ఉత్సవాలలో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజు గుప్త ఆధ్వర్యంలో చేపట్టిన నవకుండాత్మక యాగం విజయవంతమైంది.గుట్ట వద్దకు తండోప తండాలుగా ప్రజలు తరలివచ్చి నరసింహాస్వామి దర్శనం చేసుకుని తరించారు. ఒక రోజంతా ప్రత్యేక పూజలతో ఆ ప్రాంతం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. హోమాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో కొనసాగించారు, ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నవకుండాత్మక సుదర్శన నరసింహ హోమాన్ని అర్చకులు ఘనంగా జరిపారు.ఆలయ పునర్నిర్మాణ పనుల నిమిత్తంలో చేపట్టిన విశేష పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు, పునర్నిర్మాణంలో భాగంగా 11మంది వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రతువులో 50జంటలు పాల్గొన్నాయి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద నిర్వహిస్తున్న నవకుండాత్మక సుదర్శన నరసింహ హోమం కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే లకు నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మీనరసింహ స్వామికి వారు ప్రత్యేక పూజ నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకొని హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లోక కళ్యాణర్థం శ్రీ లక్ష్మీనరసింహస్వామి నవకుండాత్మక సుదర్శన నరసింహ హోమం అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని,స్వామివారి కృపా కటాక్షాలు ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలపై ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వారు స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాతరావు,అరుణార్తి వెంకటరమణ,మెదక్ కు చెందిన ఉప్పల రాజేష్, మాజీ జడ్పిటిసి సరాఫ్ యాదగిరి,పార్టీ నాయకులు చింతల స్వామి,ముత్యంరెడ్డి ఎనిశెట్టి అశోక్ గుప్తా. దేమే యాదగిరి,విప్లవ కుమార్ మహంకాళి దేవాలయ కమిటీ డైరెక్టర్ సంతోష్ కుమార్ తో పాటు పోచమ్మల అశ్విని శ్రీనివాస్,బైరం కుమార్,సుంకోజు దామోదర్ తదితరులు పాల్గొన్నారు,

## రామాయంపేట మున్సిపాలిటీలో తుది ఓటర్ల జాబితాల ప్రచురణ..

**12 వార్డుల్లో మొత్తం 13,095 ఓట్లు..**




**రామాయంపేట,జనవరి12(సూర్యరేఖ)** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం,రామాయంపేట మున్సిపాలిటీలో 12వార్డుల వారీగా తుది ఓటర్ల జాబితాలను మున్సిపల్ కార్యాలయంలో అధికారికంగా ప్రచురించారు.పట్టణ పరిధిలోని 12వార్డులలో కలిపి మొత్తం13,095 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు కీలకమైనదని పేర్కొంటూ,ఓటర్ల జాబితాల తయారీ, సవరణ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యంతరాల పరిశీలన, సవరణల అనంతరం తుది జాబితాలను విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం. దేవేందర్, టీపీఓ దేవరాజ్ మేనేజర్ రఘువరన్,ఏఈ మహేష్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఓటర్ల జాబితాలను ప్రజలు పరిశీలించుకుని తమ పేరు, వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని వారు సూచించారు.తుది ఓటర్ల జాబితాల ప్రచురణతో రామాయంపేట మున్సిపాలిటీలో రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రాథమిక ప్రక్రియ పూర్తయిందని, ప్రజాస్వామ్య పండుగకు పట్టణం సిద్ధమవుతోందని అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..



**చెన్నూర్,జనవరి12(సూర్యరేఖ)** భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.దినోత్సవం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ దుర్గం తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దుర్గం తిరుపతి మాట్లాడుతూ...స్వామి వివేకానంద లేచి నడవండి లక్ష్యం సాధించే వరకు ఆగకండి అని, నినాదం నినాదంతో ఎంతోమంది యువతను మేలుకొలిపిన గొప్ప మహనీయుడు అని అన్నారు. అదేవిదంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దుర్గం జనార్దన్ యువకులు మంతెన సమ్మయ్య,ఆకుదారి శంకర్, బోగే రవీందర్ మహేందర్ ఆకుదారి క్రిష్ణ,ఆకుదారి నవీన్,రాజబాపు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్వర్గీయ శ్రీదేవర కరుణాకర్ జ్ఞాపకార్థం మెగా ఉచిత వైద్యఆరోగ్య శిబిరం..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి12 (సూర్యరేఖ)** ప్రజా సేవయే పరమావధిగా తుది శ్వాసవరకు ప్రజలకు సేవలు అందించిన ప్రియతమ నాయకులు గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, స్వర్గీయ శ్రీ దేవర కరుణాకర్ వర్ధంతి సందర్భంగా వారి స్మారకార్థం మెగా ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతోందని భారతీయ జనతా పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవర వంశీ మాట్లాడుతూ...గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ ప్రాంత స్వామి వివేకానంద విగ్రహం సమీపంలో వేదికగా 13వ తేదీ మంగళవారం ఉదయం గం.10 లనుండి మధ్యాహ్నం గం.2.ల వరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరుగుతోందని,ఇందులో ప్రజలకు లభించు ఉచిత సేవలు వివరిస్తూ.. సాధారణ ఆరోగ్య పరీక్షలు,రక్తపోటు మరియు చక్కెర పరీక్షలు,కంటి పరీక్షలు మరియు సంప్రదింపులు,దంత పరీక్షలు,గుండె సంబంధిత సంప్రదింపులు (ఈసీజీ),పిల్లల వైద్య పరీక్షలు,స్త్రీల వైద్య సంప్రదింపులు మరియు ఉచిత మందుల పంపిణీ జరుగుతోందని తెలిపారు.పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవర వంశీ కోరారు.

# డి.ధర్మారం పీహెచ్‌సీకి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆకస్మిక తనిఖీ







**జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు 100శాతం సాధించాలి..**

**డీఎంహెచ్‌వో డా.శ్రీరామ్**

**రామాయంపేట,జనవరి12(సూర్యరేఖ)** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం డి.ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్,ఏవో డాక్టర్ హరిప్రసాద్,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నవ్య ఆకస్మికంగా సందర్శించి,ఆరోగ్య కేంద్రంలో అమలవుతున్న సేవలు,మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రక్త పరీక్షల నిర్వహణ,గర్భవతుల నమోదు,బాలింతల సంరక్షణ, మందుల లభ్యత,సిబ్బంది హాజరు,వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు,సాధించిన ప్రగతిని అధికారులు సమీక్షించారు.అలాగే లేబర్ రూమ్,స్టోర్ రూమ్,ల్యాబొరేటరీలను ప్రత్యక్షంగా పరిశీలించి, సేవల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.సిబ్బంది అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు.ముఖ్యంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను100శాతం సాధించాల్సిందేనని ప్రతి నెల టార్గెట్‌కు అనుగుణంగా అచీవ్‌మెంట్ ఉండేలా ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డాక్టర్ రేఖ,డాక్టర్ వైశాలితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య,సిబ్బంది పాల్గొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పాత్ర కీలకమని ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరామ్ తెలిపారు.

# కార్మెల్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు





**సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు**

**మందమర్రి,జనవరి12(సూర్యరేఖ)**2026 సంవత్సర వార్షిక క్రీడోత్సవ వేడుకలను మందమర్రి కార్మెల్ పాఠశాలలో క్రీడ పోటీలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కార్మెల్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాలకు కార్మెల్ ఎడ్యుకేషనల్ ప్రెసిడెంట్ సిస్టర్ మారియా అగాస్టిన్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభించారు.ఇందులో భాగంగా 800,400, 200 మీటర్ల పరుగు పందాలతో పాటు షార్ట్ ఫుడ్ రిలే పోటీలలో పాల్గొని విద్యార్థులు తమ స్ఫూర్తిని ప్రదర్శించారు. అనంతరం 26 సెప్టెంబర్ 1998లో పిఈటి గా విధుల్లో చేరి విద్యార్థులకు క్రీడలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయని,క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక,మానసిక దృఢత్వం పెరుగుతుందని విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచుతూ,చైతన్య పరుస్తూ క్రమశిక్షణతో తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు కే అమర్ ఈసంవత్సరంతో పదవి విరమణ పొందబోతున్న సందర్భంగా ఆయనకు పాఠశాల ఫాదర్, అధ్యాపకులు ముఖ్యఅతిథులు ఆయనకు శాలువా కప్పి కిరీటం ధరింపజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్మెల్ పాఠశాల డైరెక్టర్ ఫాదర్ జేవిఆర్ రెక్స్ యస్ జే మాట్లాడుతూ... కార్మెల్ వార్షిక క్రీడలు,సంక్రాంతి పండుగ,పదవి విరమణ పొందబోతున్న సన్మానాలతో కలిపి ఆటల పోటీలు నిర్వహించామని చెప్పారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచి,ఓటమితోనే నిజమైన ధైర్యం లభిస్తుందని గెలుపు కోసం విద్యార్థులు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉండాలని సూచించారు.విద్య క్రమశిక్షణ విధేయతలతో పాటు ఆటల పోటీలు పండుగల సంస్కృతిపై విద్యార్థులకు అవగాహన పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఉద్ఘాటించారు.అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన రంగ వల్లుల పోటీలో విద్యార్థుల తల్లులు పాల్గొని అబ్బుర పరిచేలా ముగ్గులు వేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద బోధనలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి..

**కొల్చారంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..**



**కొల్చారం,జనవరి12(సూర్యరేఖ)** స్వామి వివేకానంద బోధనలను యువత స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఉందని కొల్చారం సర్పంచ్ దేవన్న శేఖర్ అన్నారు.సోమవారం స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం మండల కేంద్రమైన కొల్చారంలో సంఘమిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువతలో దేశభక్తి పెంపొందించేందుకు స్వామి వివేకానంద ఇంతగానో కృషి చేసినట్లు తెలిపారు.యువత నిర్వీర్యం కాకుండా ఉండేందుకోసం స్వామి వివేకానంద బోధనలు ఎంతగానో ఉపయోగపడతాయని వక్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు సంగమేశ్వర్ సంఘమిత్ర యోజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సెలవులకు వెళ్లే వారు దొంగతనాల పట్ల జాగ్రత్తలు పాటించాలి..

**మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి,జనవరి12 (సూర్యరేఖ)** జిల్లా ఎస్పీ"డాక్టర్"వినీత్ ఆదేశాల మేరకు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలు,పట్టణాల నుంచి పలువురు తమ స్వగ్రామాలకు,విహార యాత్రలకు వెళ్లనున్న నేపథ్యంలో ఇళ్లలో దొంగతనాలు జరగకుండ ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సెలవులకు వెళ్లే ముందు ఇంటి తలుపులు, కిటికీలు సక్రమంగా లాక్ చేయాలని,విలువైన వస్తువులు,నగదు,బంగారు ఆభరణాలను ఇంట్లో ఉంచకుండ బ్యాంకు లాకర్‌లలో భద్రపరచు కోవాలని సూచించారు.ఇంటి వద్ద వెలుతురు కోసం టైమర్ లైట్లు ఏర్పాటు చేయడం,నమ్మకమైన పొరుగువారికి సమాచారం ఇవ్వడం,అవసర మైతే సీసీటీవీ కెమెరాలను అమర్చుకోవడం వంటివి దొంగతనాల నివారణకు ఉపయోగపడతా యని పేర్కొన్నారు. అలాగే,అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112కు సమాచారం ఇవ్వాలని సూచించారు.పండుగ రోజులలో పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా,పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజలు పోలీసులతో సహకరించి అప్రమత్తంగా ఉంటేనే దొంగ తనాలు పూర్తిగా నివారించవచ్చని అన్నారు.మక్తల్ పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో పండుగ కాలంలో అదనపు పట్రోలింగ్ ఏర్పాటు చేసి,రాత్రి వేళల్లో గస్తీ పెంచామని,ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి స్పష్టం చేశారు.

## రక్తదాతలను అభినందించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ నాగరాణి,ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా



**కామారెడ్డి,జనవరి12(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్ లో స్వామి వివేకా నంద జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరే షన్ (ఐవిఎఫ్)ల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్,న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి,ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు మాట్లాడుతూ...రక్తదానం ప్రాణదానంతో సమానమయని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన డాక్టర్ బాలు,జమీల్ హైమద్,డాక్టర్ వేద ప్రకాష్,డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ లను అభినందించడం జరిగింది. వివేకా నంద జయంతిని పురస్కరించుకొని కామారెడ్డి రక్తదాతల 19వ వార్షికోత్సవం సందర్భంగా జాతీయస్థాయిలో రక్తదాన కార్యక్రమాలలో కృషి చేస్తున్న సంస్థలకు,రక్తదాన శిబిరాలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు 2025వ సంవత్సరంలో మూడుసార్లు రక్తదానం చేసిన ఉత్తమ రక్తదాతలకు, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారికి మోటివేటర్ అవార్డులను ఉప్పల శ్రీనివాస్ గుప్తా,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేయడం జరిగింది.రక్త దాతల సేవలు వెలకట్టలేని వని వారిని అభినందించాలని ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం ఈ అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రక్తదాతల సేవలను గుర్తించాల్సిన బాధ్యత సమాజం పైన ఉన్నదని అన్నారు.

## డంపు యార్డ్స్ వద్ద చెత్త నిర్వహణ అస్తవ్యస్తం..

**అంగన్వాడి నిర్వహణ సరిగ్గా లేదని ప్రజావాణిలో ఫిర్యాదు..**




**చెన్నూర్,జనవరి12(సూర్యరేఖ)** భీమారం మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రామల్ల రాజ్ కుమార్ డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు.అనంతరం భీమారం మండల కేంద్రంలోని డంపు యార్డ్లో చెత్తని తగలబెడుతున్నారని అలా చెత్తని తగలబెట్టకుండా తడి చెత్త పొడి చెత్తగా విభజించి వాటిని కంపోస్ట్ ఎరువులుగా తయారు చేసే విధానాలపై అవగాహన కల్పించాలని అదేవిధంగా భీమారం మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ల నిర్వ హణ సరిగా లేదని బాల్యవిద్య దశ సరిగలేదని,ఆట వస్తువులు, సరైన తిండి,లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా ప్రత్యేక శ్రద్ధ కొరు వడిందని రాజ్ కుమార్ ఆరోపించారు.అదేవిధంగా భీమారం మండల కేంద్రంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఉండేవని రోడ్డు వెడల్పులో అవన్నీ తొలగించారని డివైడర్ మధ్యలో మంచి పూల చెట్లు పెంచాలని అన్నారు.

# స్వామి వివేకానందుని 163వ జయంతి వేడుకలు

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం..**



**రామాయంపేట,జనవరి12(సూర్యరేఖ)** యువతలో జాతీయ భావం,సేవాభావం, ఆత్మవిశ్వాసాన్ని నాటిన మహనీయుడు స్వామి వివేకానందుని 163 వ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు స్వామి వివేకానందుని ఆలోచనలు,యువతకు ఇచ్చిన సందేశాలు నేటి సమాజానికి మరింత ప్రాసంగికమని పేర్కొన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విద్య క్రమశిక్షణ దేశసేవ అనే లక్ష్యాలతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం,యూత్ అధ్యక్షులు పోచమ్మల గణేష్,పట్టణ అధ్యక్షులు పచ్చుంటి రాము, ప్రగతి ధర్మారం గ్రామ అధ్యక్షులు పిట్ల శ్రీశైలం,బీసీ సంఘం నాయకులు అనిల్తో పాటు పలువురు నాయకులు, యువకులు పాల్గొని జాతీయ యువజన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. స్వామి వివేకానందుని బోధనలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి సమాజాభివృద్ధికి దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం యువతకు స్ఫూర్తినిస్తూ,సామాజిక మార్పుకు దిశానిర్దేశం చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంది 163 జయంతి వేడుకలు..



**కొల్చారం,జనవరి11(సూర్యరేఖ)**ఏబీవీపీ ఆధ్వర్యంలో కొల్చారం మండలం రంగంపేట గ్రామంలో సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా విగ్రహానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తదనంతరం వారు మాట్లాడుతూ...స్వామి వివేకానంద వారి ఆశయాలతో ఉక్కునరాలు ఇనుప కండరాలు కలిగిన యువత ముందుకు నడిస్తే భారత్ అతి త్వరలో విశ్వగురుగా మారడం ఖాయమని,ఆ దిశలోనే దేశభక్తి క్రమశిక్షణతో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినయ్ దుర్గ, ప్రసాద్,కృష్ణ,నవీన్,బిట్టు తదితరులు పాల్గొన్నారు.

## శివదీక్ష స్వాముల పూజలో బీజేపీ నాయకుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ పూజలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి12 (సూర్యరేఖ)** కార్వాన్ లో శివదీక్ష స్వాముల సన్నిధిలో శివదీక్ష స్వాము లు ఏర్పాటు చేసిన పూజా కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ విచ్చేసి స్వామిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.శివదీక్ష స్వాముల పూజా కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి శివదీక్ష గురుస్వామి,ప్రభు పూజారి,గురుస్వామి బి.వెంకటేష్,నందు, సుధా కర్ యాదవ్,కొండన్న, రమేష్ శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో ఘనంగా గ్యార్మీ ఉత్సవాలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్




**ఉప్పల్,జనవరి12(సూర్యరేఖ)** శ్రీనగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జలీల్ పాషా ఆధ్వర్యంలో జరిగిన గ్యార్మీ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ.. సమాజంలో సోదరభావం,శాంతిని పెంపొందించడంలో గ్యార్మీ పండుగలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.మైనారిటీ సోదరులందరికీ ఈ పండుగ శుభ సందర్భంలో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ తోఫిక్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు రఫీక్,శ్రీకాంత్ యాదవ్, సందీప్, భాస్కర్,జిల్లు అశోక్,అలీ,సాగ ర్,శ్రీధర్,కిట్టు,స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా అస్తిత్వాన్ని కాపాడుకుంటాం.. ప్రభుత్వ విలీన ప్రతిపాదనపై బీజేపీ సమరభేరి

**రంగారెడ్డి జిల్లాను హైదరాబాదులో కలవనివ్వం..హైదరాబాద్ వద్దు రంగారెడ్డి జిల్లా ముద్దు..**
**రాజేంద్రనగర్ ఆరాంఘర్ చౌరస్తాలో భారీ మహాధర్నా-వేలాదిగా తరలివచ్చిన బీజేపీ శ్రేణులు**
**ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు పంతంగి రాజుభూపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి**
**ప్రజల అభిప్రాయం లేని విలీనం.. అప్రజాస్వామికం-బీజేపీ నేతలు**










**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లాను హైదరాబాద్ జిల్లాలో విలీనం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సమరశంఖం పూరించింది. రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ పోన్నమోని మల్లేష్ యాదవ్ అధ్యక్షతన,ఆరాంఘర్ చౌరస్తాలో సోమవారం భారీ "మహాధర్నా"నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజు భూపాల్ గౌడ్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి,లు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాను హైదరాబాద్‌లో విలీనం చేయడం అనేది కేవలం పరిపాలనాపరమైన నిర్ణయం కాదు,దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని అన్నారు.ఈ ప్రాంత ప్రజల భూములు,స్థానిక ఉపాధి అవకాశాలు రాజకీయ ప్రాధాన్యతలను దెబ్బతీసేందుకే ప్రభుత్వం ఈ ఎత్తుగడ వేస్తోందన్నారు.జిల్లాకు తనకంటూ ఒక ప్రత్యేక సామాజిక,భౌగోళిక గుర్తింపు ఉందన్నారు.కనీసం గ్రామసభలు నిర్వహించకుండా,ప్రజాభిప్రాయాన్ని సేకరించకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రజల హక్కుల కోసం బీజేపీ తుది శ్వాస వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పంతంగి రాజుభూపాల్ గౌడ్ మాట్లాడుతూ. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తూ రంగారెడ్డి జిల్లా ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, జిల్లాలోని గ్రామీణ,అర్ధపట్టణ ప్రాంతాలను హైదరాబాద్‌లో కలిపి గందరగోళం సృష్టించాలని చూస్తోందన్నారు.విలీనం జరిగితే స్థానిక సమస్యలు పక్కన పడిపోతాయి,ప్రజల స్వయం నిర్ణయ హక్కు హరించబడుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.జిల్లాకు తనకంటూ ఒక ప్రత్యేక సామాజిక,భౌగోళిక గుర్తింపు ఉందని,కనీసం గ్రామసభలు నిర్వహించకుండా ప్రజాభిప్రాయాన్ని సేకరించకుండా ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధమన్నారుఈ సందర్భంగా నినాదాలతో హోరెత్తిన రాజేంద్రనగర్ ధర్నాలో పాల్గొన్న వేలాది మంది కార్యకర్తలు "హైదరాబాద్ వద్దు -రంగారెడ్డి జిల్లా ముద్దు",రంగారెడ్డి జిల్లాను హైదరాబాద్‌లో కలపవద్దు"అంటూ నినాదాలతో ఆరాంఘర్ చౌరస్తాను హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందేలా శ్రీరాములు యాదవ్,జిల్లా మాజీ అధ్యక్షులు అంజన్ కుమార్ గౌడ్,గోల్కొండగోషామహల్ ప్రబారి వై.శ్రీధర్ వనపర్తి జిల్లా ప్రబారి బొక్క బాల్ రెడ్డి,జోగి రవి అడికే జనార్దన్,ఎం.సంగీత,మేకల వనితరెడ్డి సబాద విజయకుమార్,పసుపుల సందీప్,బాబు రావు సూరెడ్డి వినయ్ రెడ్డి,గోదా పాండుయాదవ్ సదాల రాజశేఖర్ రెడ్డి,చేడం వెంకట్ రమణగుప్తా,జోగి రవి

# పద్మశాలి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు టాలెంట్ టెస్ట్







**గెలుపొందిన వారికి బహుమతులు అందించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జనవరి12(సూర్యరేఖ) :** భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన మహానుభావుడు స్వామి వివేకానంద అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వివరించారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు.అందులో భాగంగా పద్మశాలి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఇటీవల రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్వామి వివేకానందుడి జీవిత చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు ఆయన చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. 2000 మంది విద్యార్థులు పాల్గొన్న పరీక్షలో మొదటి బహుమతి కాటేదాన్ స్ప్రింగ్ డేల్స్ పాఠశాల విద్యార్థి బిర్దార్ ప్రతీక్ష రూ.10వేల నగదు బహుమతి,రెండవ బహుమతి రాజేంద్రనగర్ ఆదర్శ పాఠశాల ఆర్యన్ కుమార్ ఝా రూ.5వేలు,మూడవ బహుమతి కాటేదాన్ రవి బ్రిలియంట్ స్కూల్ కృష్ణ సంక్ష రూ.3 వేలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరగడమే కాకుండా గొప్ప వ్యక్తుల గురించి విద్యార్థులు తెలుసుకునే అవకాశం దక్కుతుందని వివరించారు.ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సేవా సమితిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర రాథోడ్, రామకృష్ణ సేవా సమితి సభ్యులు బొల్ల శ్రీనివాస్, నరేందర్ స్థానిక నాయకులు మసన వెంకటేష్, ధనుంజయ్ మహేష్ గౌడ్,గంజి వెంకటేష్,పి.సూర్య కిరణ్ ప్రొఫెసర్ ఉమాదేవి,

## భారత్‌లో క్రిప్టో నిబంధనలు మరింత కఠినం

**ఢిల్లీ:** డిజిటల్ ఆస్తుల మార్కెట్‌లో చట్ట విరుద్ధ కార్యకలాపాలను తొలగించే ప్రయత్నంలో భాగంగా, భారతదేశ ఆర్థిక నిఘా విభాగం (ఎఫ్ఐయూ) క్రిప్టోకరెన్సీ ఎక్స్చేంజీల కోసం కఠినమైన కొత్త యాంటీ-మనీ లాండరింగ్ (ఏఎంఎల్), నో యువర్ కస్టమర్ (కేవైసీ) ప్రోటోకాల్‌లను ఆవిష్కరించింది. వీటిలో ఆన్‌బోర్డింగ్ ప్రక్రియ సమయంలో తప్పనిసరి లైవ్‌నెస్ డిటెక్షన్ (లైవ్ సెల్ఫీలు), భౌగోళిక ట్రాకింగ్ (జియో ట్యాగింగ్) వంటివి ఉన్నాయి. ఈ నెల 8న జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, క్రిప్టో ఎక్స్చేంజీలను వర్చువల్ డిజిటల్ అసెట్ (వీడీఏ) సర్వీస్ ప్రొవైడర్లుగా వర్గీకరించారు. ఇప్పుడు వీడీఏలు సాధారణ డాక్యుమెంట్ అప్‌లోడ్‌లను అనుమతించడంతో పాటు మరిన్ని పనులు చేయాల్సి ఉంటుంది.కొత్త నిబంధనల ప్రకారం, వినియోగదారులు తమ ఉనికిని ధ్రువీకరించే 'లైవ్ సెల్ఫీ' తీసుకోవాలి. సాధారణంగా కళ్లు రెప్ప వేయడం లేదా తల కదలిక ద్వారా ఈ చర్య స్టాటిక్ ఫొటోలు లేదా డీప్‌ఫేక్‌ల వాడకాన్ని నిరోధించడంలో సాయపడుతుంది. వినియోగదారు ఖాతాను సృష్టించడం ప్రారంభించిన కచ్చితమైన అక్షాంశం, రేఖాంశం, తేదీ, సమయ ముద్ర; ఐపీ చిరునామాను ఎక్స్చేంజీలు నమోదు చేయాల్సి ఉంటుంది. 'పెన్నీ-డ్రాప్' పద్ధతి అవసరం. దీనిలో బ్యాంక్ ఖాతా యాక్టివ్‌గా ఉందని, రిజిస్ట్రంట్‌కు చెందినదని నిర్ధారించడానికి నామమాత్రపు రూపాయి లావాదేవీని ప్రాసెస్ చేస్తారు. పాన్ (శాశ్వత ఖాతా సంఖ్య)తో పాటు వినియోగదారులు పాస్‌పోర్ట్, ఆధార్ లేదా ఓటరు ఐడీ వంటి సెకండరీ ఐడీని, ఇ-మెయిల్ ఐడీ, ఫోన్ నంబరు కోసం ఓటీపీ ధ్రువీకరణను అందించాలి.

## ట్రూ అప్ బాదుడు...

**హైదరాబాద్ :** రాబోయే సంవత్సరానికి (2026 27) సంబంధించి ఎలాంటి ఛార్జీల భారాన్ని మోపని డిస్కంలు పాతకాలం నాటి ట్రూ అప్ ఛార్జీల భారాన్ని వినియోగదారులపై మోపేందుకు రంగం సిద్ధంచేశాయి. 2022-23, 2023- 2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ట్రూ అప్ ఛార్జీలకు సంబంధించి ఉత్తర మండల విద్యుత్తు పంపి ణీ సంస్థ(ఎన్‌పీడీసీఎల్), దక్షిణ మండల విద్యుత్తు పంపిణీ సంస్థ (ఎస్‌పీడీసీఎల్)లు రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) ముందు ఇందుకు సంబంధించిన పిటిషన్లన సమర్పించాయి. ఈ మూడేళ్లకు సంబంధించి మొత్తం రూ.8,532 కోట్లను వినియోగదారులపై భారం పడనుంది. విద్యుత్ కొనుగోలు అంచనాలకు, కొనుగోలు చేసినదానికి మధ్య తేడానే ట్రూఅప్ ఛార్జీలుగా చెప్పవచ్చు. 2022 ఎస్పీడీసీ ఎల్ రూ.4,104కోట్లు, ఎన్‌పీడీసీఎల్ రూ. 2,779 కోట్లను ట్రూఅప్ ఛార్జీలుగా ప్రతిపాదించాయి.అలాగే 2023 ఆర్థిక సంవ త్సరంలో ఈ రెండు డిస్కంలు కలిసి రూ. 2,448 కోట్లుగా ట్రూఅప్ ఛార్జీలను ప్రతిపాదించాయి. అంటే ఈ రెండు సంవత్సరాల్లో ట్రూఅప్ చార్జీలుగా రూ.9,331 కోట్లకు డిస్కంలు ప్రతిపాదించాయి. అయితే 2024 కొనుగోలు అంచనాలకంటే కొనుగోలు చేసిన విద్యుత్తు ఖర్చు తక్కువగా ఉండటంతో రెండు డిస్కంల పరిధిలో రూ.799 కోట్లు తక్కువగా తేలింది. మొత్తం మూడు ఆర్థిక సంవత్సరాలకు కలిపి రూ.8,532 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు అనుమతించాలని ప్రతిపాదిస్తూ డిస్కంలు చేసుకున్న విజ్ఞప్తిపై ఈఆర్సీ బహిరంగ విచారణ చేయనుంది. దీనిపై ఏమైనా అభ్యంత రాలుంటే ప్రజలు, సంస్థలు, ఎన్జీవోలు, నిపుణులు ఈనెల 31లోగా తెలపవ చ్చు. ఈ రెండు డిస్కంల పిటిషన్లపై ఫిబ్రవరి 27న హైదరాబాద్‌లోని ఈఆర్సీ భవన్‌లో బహిరంగ విచారణ జరుపుతుంది.

## ఫ్యూచర్ సిటీ కోసం వెబ్ సైట్



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ పనులు వేగవంతమయ్యాయి. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు అందించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థలు, వినోద కేంద్రాలతో కూడిన ఈ భావి నగరం భారీ విస్తీర్ణంలో అభివృద్ధి చెందుతోంది.తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న హైదరాబాద్ ఫోర్త్ సిటీ (భారత్ ఫ్యూచర్ సిటీ) ప్రాజెక్టు పనులు శరవేగంగా పుంజుకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ ప్రాజెక్టును ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలోనే ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ప్రజలకు, పెట్టుబడిదారులకు చేరువ చేసేందుకు ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఐటీ శాఖలోని ఒక ప్రత్యేక విభాగం 'ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ' పేరుతో అత్యాధునిక వెబ్‌సైట్‌ను సిద్ధం చేస్తోంది. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పోర్టల్‌ల తరహాలోనే ఇది ఉండనుంది. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ తెలంగాణ పేరుతో ఉన్న వెబ్‌సైట్‌లో ప్రాథమిక సమాచారం ఉండగా.. కొత్త పోర్టల్‌లో పరిశ్రమల ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కోసం పూర్తిస్థాయి డిజిటల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఇళ్ల నిర్మాణాలు, ప్లాట్ల క్రయవిక్రయాలు, అనుమతుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వీలుంటుంది.రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ గ్రామాల పరిధిలో ఈ భావి నగరం రూపుదిద్దుకుంటోంది. తొలి దశలో 32 గ్రామాల పరిధిలో 432 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో దీనిని ప్రారంభించాలని అనుకున్నప్పటికీ.. భవిష్యత్ అవసరాల దృష్ట్యా దీనిని 56 గ్రామాలు 765 చదరపు కిలోమీటర్ల భారీ విస్తీర్ణానికి పెంచారు. ఇక్కడ కేవలం ఐటీ, ఫార్మా సంస్థలే కాకుండా గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలు, అంతర్జాతీయ స్థాయి విద్యా సంస్థలు కొలువుదీరనున్నాయి. ఇటీవల నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్-2047' విజయవంతం కావడంతో పెట్టుబడిదారుల నుంచి భారీగా ఆసక్తి వ్యక్తమవుతోంది.ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో భూ సరిహద్దుల నిర్ణయం కోసం ప్రత్యేకంగా 20 మంది సర్వేయర్లను ప్రభుత్వం నియమించింది. వీరు ప్రైవేటు, పట్టా, ప్రభుత్వ భూములను గుర్తించి సరిహద్దులు నిర్ణయిస్తారు. మీర్‌ఖాన్‌పేటలో ఫ్యూచర్ సిటీ శాశ్వత కార్యాలయాన్ని ఫిబ్రవరి నెలాఖరులోపు ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రాజెక్టుపై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు వెబ్‌సైట్‌లో 'ప్రశ్నలు-సమాధానాలు' విభాగాన్ని కూడా ఏర్పాటు చేశారు.

## ప్రాణాంతకంగా మారిన చైనా మాంజా



**హైదరాబాద్ :** చైనా మాంజా మరోసారి ప్రాణాంతకంగా మారుతోంది. నిషేధిత చైనా మాంజా కారణంగా రోజురోజుకూ ప్రమాదాలు పెరుగుతుండటంతో పాటు మూగజీవాలు, పక్షులు భారీగా బలవుతున్నాయి. ఇటీవల పాతబస్తీ ప్రాంతాల్లో చైనా మాంజాకు చిక్కి పదుల సంఖ్యలో పావురాలు మృత్యువాత పడటం కలచివేసే అంశంగా మారింది. గాలిలో కనిపించని విధంగా ఉండే ఈ పదునైన మాంజా పక్షుల రెక్కలు, మెడలను కోసేస్తుండటంతో అవి తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇదే మాంజా వాహనదారులకు కూడా ముప్పుగా మారుతోంది. ద్విచక్ర వాహనదారులు, ముఖ్యంగా మెడ భాగంలో చైనా మాంజా తగిలి తీవ్ర గాయాలపాలవుతున్న ఘటనలు గతంలోనూ నమోదయ్యాయి. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ చార్మినార్ జోన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. డీసీపీ కారే కిరణ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో వాహనదారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా సేఫ్టీ రాడ్లను పంపిణీ చేస్తూ, చైనా మాంజా వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. మెడను రక్షించే విధంగా అమర్చుకునే ఈ సేఫ్టీ రాడ్లు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. పాతబస్తీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో వాహనదారులు వీటిని తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు.అదేవిధంగా ఫలక్‌నుమా పోలీసులు చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. గాలిపటాల పండుగ సమయంలో పిల్లలు చైనా మాంజా వినియోగించకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు గాలి పటాలను పంపిణీ చేస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. చైనా మాంజా వాడటం చట్టరీత్యా నేరమని, దీని వల్ల మనుషులకే కాకుండా పక్షులు, జంతువులు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని పోలీసులు స్పష్టం చేశారు. సురక్షితమైన నూలు, పర్యావరణానికి హానికరం కాని మాంజానే ఉపయోగించాలని సూచించారు. చైనా మాంజా వాడకం పూర్తిగా ఆపివేయాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని పోలీసులు తెలిపారు. నిషేధిత మాంజాను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల ఆనందం ఇతరుల ప్రాణాలకు ముప్పుగా మారకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పోలీసులు కోరుతున్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు చైనా మాంజా వల్ల జరుగుతున్న ప్రమాదాలను తగ్గించడంలో కీలకంగా మారతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,